| స్థపతిస్సౌవిదల్లకః॥౧౫౯॥ కారుస్సూర్యోధిపో యష్టా బృహస్పతిసవస్య చ। | స్థపతి*పు॥ ఇది-కొజ్జావానికిని- శిల్పికిని-సూర్యునకును. అధిపునికిని-బృహస్పతియాగము చేసినవానికిని పేరు- * |
| వృత్తాంతస్స్యాత్ప్రకరణే ప్రకారే కార్త్స్న్యవార్తయోః॥౧౬౦॥ | వృత్తాంత*పు॥ ఇది - ప్రస్తావమునకును - విశేషమునకును-అంతయనుటకును-లోకవార్తకును పేరు- * |
| శుద్ధాంతోంతఃపురే రాజ్ఞాం కక్ష్యాంతర రహస్యయోః। | శుద్ధాంత*పు॥ ఇది-రాజులయొక్క-యంతఃపురమునకును-తొట్టికట్టునకును- రహస్యమునకును పేరు- * |
| నివాతో దృఢసన్నాహ ఆశ్రయే వాతవర్జితే॥౧౬౧॥ | నివాత*పు॥ ఇది - ఆయుధములచేత భేదింపరాని జోడునకును - ఉండుచోటునకును - గాలిలేనిస్థలమునకును పేరు- * |
| భవేచ్ఛాస్త్రేపి దృష్టాంత | దృష్టాంత*పు॥ ఇది - శాస్త్రమునకును- అపిశబ్దమువలన ప్రత్యక్షార్థమునకును-ప్రతిగా చూచిచెప్పుటకును పేరు. |
| శ్శకుంతో భాసపక్షిణోః॥ | శకుంత*పు॥ ఇది- చముడుకాకికిని- పక్షిమాత్రమునకును పేరు- * |
| కపోతస్తు భవేత్పక్షిభేదే పారావతేపి చ॥౧౬౨॥ | కపోత* పు॥ ఇది-పక్షిభేదమునకును-పావురమునకును పేరు- * |
| ఆనర్తో నృత్తశాలాయాం నీవృద్భేదే జనే యుధి। | ఆనర్త*పు॥ ఇది-నాట్యశాలకును-దేశభేదమునకును జనమునకును-యుద్ధమునకును పేరు- * |
| ఆవర్త ఆవర్తనే స్యాచ్చింతనే పయసాం భ్రమే॥౧౬౩॥ | ఆవర్త* పు॥ ఇది-అంతటనుండుటకును-చింతకును-ఉదకమున బుట్టినసుడికిని పేరు- * |

సంవర్తః ప్రలయే మేఘే బిభీతకతరావపి।

సంవర్త ✱ పు॥ ఇది-ప్రలయమునకును-మేఘమునకును-తాండ్రిచెట్టునకును పేరు- ✱

భవేత్తదాత్వే ప్యాపాత

ఆపాత ✱ పు॥ ఇది-తత్కాలమునకును పేరు- ✱

ఆఘాతస్సీమఘాతయోః॥

ఆఘాత ✱ పు॥ ఇది-ఎల్లకును-గుంటకును పేరు- ✱

ఉపక్రమే స్యాదుద్ఘాతశ్చరణస్ఖలనేపిచ

ఉద్ఘాత ✱ పు॥ ఇది- ఆరంభమునకును-కాలుజారుటకును పేరు- ✱

సంఘాతో నరకే బృందే

సంఘాత ✱ పు॥ ఇది. నరకభేదమునకును- సమూహమునకును పేరు- ✱

వ్యాఘాతో విఘ్నయోగయోః॥ ౧౬౬॥

వ్యాఘాత ✱ పు॥ యిది-విఘ్నమునకును-యోగభేదమునకును పేరు- ✱

భరతశ్శబరే రామానుజే భారతవర్షకే। దుష్యంతజే నటే నాట్యశాస్త్రకృత్తంతువాయయోః॥ ౧౬౭॥

భరత ✱ పు॥ యిది-ఎరుకువానికిని-రామునితమ్మునికిని-భరతవర్షమునకును- దుష్యంతుని కుమారునికిని-నట్టువవానికిని-నాట్యశాస్త్రము జేసిన మునికిని - నేతగానికిని పేరు- ✱

సికతాస్స్యుర్వాలుకాయాం శర్కరాయాం గవాంతరే। సికతావత్ప్రదేశేచ

సికతా ✱ స్త్రీ॥ ఇది-ఇసుకకును-సున్నపురాతికిని-గోవిశేషమునకును-ఇసుకభూమికి పేరు- ✱

తృణతాతు ధనుష్యపి।

తృణతా ✱ స్త్రీ। ఇది-ధనస్సునకును - అపిశబ్దమువలన తృణభావమునకును పేరు- ✱

సంహితా వర్ణసంయోగే శాస్త్రభేదైకదేశయోః।

సంహితా ✱ స్త్రీ॥ ఇది-అక్షరములెడదెగక నుండుటకును-శాస్త్రమునకును-వేదభేదమునకు నేకభాగమునకును పేరు-

వసతిస్థాననిశయోర్జనవేశ్మని వేశ్మని॥ ౧౬౮॥

వసతి ✱ స్త్రీ॥ యిది-ఉనికికిని-రాత్రికిని- జనాశ్రయమైన యింటికిని-సామాన్యముగా నింటికిని పేరు- ✱

సంతతిః పఙ్క్తివిస్తారే పారంపర్యసుతాన్వయే।

సంతతి ✱ స్త్రీ॥ యిది-పఙ్క్తిదైర్ఘ్యమునకును.పూర్వము నుంచివచ్చిన పుత్రసంతతికిని పేరు- ✱

ఆయతిస్స్యాద్దీర్ఘతాయాం ప్రభావాగామికాలయోః॥ ౧౬౯॥

ఆయతి ✱ స్త్రీ॥ యిది-దీర్ఘమగుటకును-ప్రభావమునకును-రాగలకాలమునకును పేరు- ✱

సమితిస్సంగరే సామ్యే సభాయాం సంగమేచసా।

సమితి ✱ స్త్రీ॥ యిది-యుద్ధమునకును-ఉపమానమునకును-సభకును-కూడుటకును పేరు- ✱

ప్రకృతిః పంచభూతేషు స్వభావే సచివాదిషు ॥ ౧౭౦ ॥ ప్రధానే కారణే గుహ్యే జంతౌ ఛందసి మాతరి।

ప్రకృతి ✱ స్త్రీ - యిది. పృథివ్యాదిపంచభూతములకును-స్వభావమునకును-స్వామ్యమాత్యాదిరాజ్యాంగములకును ప్రధానమునకును-ఉపాదానకరణమునకును-భగమునకును జంతుసామాన్యమునకును-ఛందోభేదమునకును-తల్లికిని పేరు- ✱

నివృత్తిర్మనసస్తోషే మోక్షే ప్రత్యాగతావపి ॥ ౧౭౧॥

నివృత్తి ✱ స్త్రీ-యిది-మనస్సంతోషమునకును-మోక్షమునకును-మరలవచ్చుటకును నామము- ✱

ఆకృతిర్గాత్రే సామాన్యచ్ఛందోభేదేష్వ

ఆకృతి ✱ స్త్రీ-యిది-శరీరమునకును- సామాన్యమునకును ఛందోభేదమునకును పేరు- ✱

భాదితిః। ఉభూభూర్దేవమా। అదితి * సీ॥ ఇది-పార్వతికిని- భూమికిని- దేవతలతల్లి
తాచ
కిని జేరు- *

కుసృతిశ్శాఠ్యభర్త్సనే॥ సృతి * సీ॥ యిది-పరద్రోహార్థమై యొక కార్యమునుద్దేశించి మతియొక కార్యముం జేయుటకును-పరునికి భయము నుపుట్టించుటకును పేరు- *

నియతిర్దైవనియమౌ నియతి * సీ-యిది - దైవమునకును నియమమునకును నామములు. ... ... *

విచ్ఛాయుజ్ఞేఽనుమతిః। అనుమతి * సీ-ఇది-యిచ్ఛకును-ఆజ్ఞకును నామము. *

ప్రసూతిజన్మతనయౌ ప్రసూతి * సీ-ఇది-పుట్టుటకును-కుమారునికి నామము.

పఙ్క్తిః పఙ్క్త్యాలిమార్గనీ॥ పఙ్క్తి * సీ-యిది-పఙ్క్తికిని- మార్గమునకును నామము.

దుర్గతిర్నైస్స్వ్యనరకౌ దుర్గతి * సీ-యిది-దారిద్ర్యమునకును- నరకమునకును నామము. ... ... *

వ్రతతిస్తతివీరుధౌ। వ్రతతి * సీ-యిది సమూహమునకును-తీగెకును నామము.

సంవిత్తిర్జ్ఞానసంవాదౌ సంవిత్తి * సీ-యిది-జ్ఞానమునకును- సంవాదమునకును నామము. ... ... *

సుఖనాశౌతు నిర్వృతిః॥ నిర్వృతి * సీ-యిది-సుఖమునకును-నాశనమునకును నామము. ... ... *

ప్రవృత్తిర్నిర్ఝరోదన్తౌ ప్రవృత్తి * సీ-యిది-కొండకాలువకును- లోకవార్తకును నామము. ... ... ... *

విచ్ఛిత్తిర్భావలేపనే। విచ్ఛిత్తి * సీ॥ యిది-అభిప్రాయమునకును పూతకును పేరు.

పఙ్క్తిమూలే ప్రతిపది పఙ్క్తి పఙ్క్తి * సీ-యిది-రేకు మొదటికిని-పాడ్యమికిని పేరు

ర్జగతీభువి ॥౧౭౫॥ వాస్తౌ జగతి * సీ॥ యిది-భూమికిని-వాస్తువునకును- పంద్రెండక్షరముల పాదముల ఛందస్సునకును పేరగునపుడు- పుం.

ఛందసి లోకేచ

రేవతీ సీరిపత్న్యపి। రేవతి * సీ-యిది-బలరామునిభార్యకును - అపిశబ్దమువలన రేవతియను పేరుగల నక్షత్రమునకును నామము. *

బృహతీ క్షుద్రవార్తాకీ క్షు బృహతి * సీ-యిది-వాకుడుచెట్టునకును- అంగహీనురాలైన వేశ్యకును- తొమ్మిదియక్షరముల పాదముగల ఛందస్సునకును-వాక్కునకును నామము- *
ద్రాఛందస్సువాచిచ॥

మాలతీయువతిర్జ్యోత్స్నా మాలతి * సీ-యిది-ప్రాయపుస్త్రీకిని-వెన్నెలకును-జాజితీగెకును- నదీమధ్యమునకును నామము- *
జాతీషు నదిదంతరే।

జీవంతీ జీవతీ శమ్యోగుడూ జీవంతి * సీ-యిది-పాలకూరకును-కాయధాన్యముల పొట్టునకును-తిప్పతీగెకును-బదనికకును నామము. *
చీవందయోరపి॥

హసంతీ శాకినీభేదో మల్లి హసంతి * సీ।యిది- శాకినీభేదమునకును- మల్లెతీగకును కుంపటికి నామము. *
కాంగారధాన్యపి।

వాసంతీ మాధవీయూథ్యోః వాసంతి * సీ -యిది-పువ్వులగురువిందకును-అడవిమొల్లకును-కలిగొట్టు చెట్టునకును-ఒంటెనకును నామము- *
పాటలా యాంద్రమేళకే॥

వనితాజనితాత్యంతరాగ వనితా- * సీ యిది-మిక్కిలియనురాగము బుట్టించు స్త్రీకిని-సామాన్యస్త్రీకిని నామము- *
యోషితి యోషితి।

రసితస్తనితే ధ్వానే। రసిత * పు. యిది-గర్జనమునకును-ధ్వానమునకు పేరు-

నిమిత్తంహేతుచిహ్నయోః॥
క్రందితంరుదితేహూతా
వింగితంరతిచేష్టయోః।
అనంతంగగనేక్లీ శేషుమా
న్నేశవిశేషయోః॥౧౭౦॥
అనంతాపూర్ణిమాదూర్వా
విశల్యాశారిబామహీ।
కృష్టావప్యనృతంమిథ్యా
కృష్టావప్యజితాచ్యుతౌ॥

నిమిత్త న॥ ఇది-కారణమునకును-గురుతునకును పేరు-

క్రందిత న॥ ఇది-రోగమునకును-పిలుచుటకును పేరు-

ఇంగిత న॥ ఇది-రతికిని- చేష్టావిశేషమునకును పేరు-

అనంత ఇది-ఆకాశమునకు పేరైనప్పుడు॥ న ॥ విష్ణువున కును-ఆదిశేషునకును పేరయినపుడు॥పు॥పున్నమకును-దూర్వ కును- వెన్నవెదురుకూరకును - సుగంధపాలకును-భూమికిని పేరయినపుడు॥స్త్రీ॥

అనృత*న॥ ఇది- కృషికిని-అబద్ధమునకును పేరు-

అజిత*అచ్యుత*పు ॥ ఈరెండును-విష్ణువునకు పేళ్లు- అపిశబ్దమువలన అజితశబ్దము గెలువబడనివానికి పేరగునప్పు డు॥త్రి॥

క్లీబంప్రధానే ప్యవ్యక్తం
విష్ణుశంకరయోఃపుమాన్।
నిర్ముక్తో ముక్తసంసారే ము
క్తకంచుకపన్నగే॥౧౭౧॥
ఉన్మత్తఃపుంసిధుత్తూరే

అవ్యక్త*ఇది-ప్రధానమునకు పేరయినప్పుడు॥న॥విష్ణువు నకువునకును పేరయినపుడు॥ పు॥

నిర్ముక్త*పు॥ ఇది-సంసారమునువదలినవానికిని- కుబు సము విడచినపాముకును పేరు-

ఉన్మత్త*పు॥ఇది-ఉమ్మెత్తచెట్టునకును- మఱియుచిత్త భ్రమగలవానికిని పేరు-

దుర్జాతంవ్యసనేపిచ

దుర్జాత*న॥ ఇది-వ్యసనమునకు పేరు-అపిశబ్దమువలన అన్యజాతికిబుట్టినవానికి పేరగునప్పుడు। త్రి॥

ఆఖ్యాతంతిఙిచక్లీబ

ఆఖ్యాత*న॥ ఇది- ధాతువుమీఁదవిధింపఁబడినతిఙాదు లకును- చకారమువలన చెప్పబడిన దానికిని పేరు-

ఆప్లుతస్నాతకేచనా॥

ఆప్లుత*పు॥ ఇదివేదమునుజదివినశిష్యుఁడు నాశ్రమాంతర మును బొందకవ్రతశీలుఁడై తీర్థయాత్ర చేయు బ్రహ్మచారికి పేరు

అక్షతంతండులే ధాన్యేక్లీ
బంలాజేషుచేస్త్రనా। యవే
షుపుంస్య

అక్షత*ఇది- బియ్యమునకును-ధాన్యమునకును పేరగు నప్పుడు॥ న॥ పేలాలకుపేరగునప్పుడు॥పు॥ యవలకుపేరగు నప్పుడు॥పు॥

థోత్తప్తం శుష్కమాంసేపి
సద్వయోః॥౧౭౨॥
ఆచితశ్శకటోన్మేయే పలా
నామయుతద్వయే।
అనంతాద్యానిరంతాది
ష్వనుక్తార్థేషువాచ్యవత్॥

ఉత్తప్త*న॥ఇది-ఎండినమాంసమునకును- అపిశబ్దము వలనమిక్కిలికాల్పబడినదానికిని పేరు-

ఆచిత*పు॥ఇదిబండిచేత మోయఁదగిన భారమునకును- ౨౦౦౦౦పలముల భారమునకును పేరు-

*అనంతాద్యాః-అనంతశబ్దము మొదలయినవి-నిరంతా దిషు-నిరంతము మొదలయిన అనుక్తార్థేషు- చెప్పబడనియర్థ ములందు-వాచ్యవత్-విశేష్యలింగములు- ఉదాహరణము- అనంతా-నాశనములేనిది॥ త్రి॥ [illegible] ॥

స్త్రీ॥ ఇత్యాదులు-

త్రిష్వాహతంస్యాద్గుణితే
మృషార్థే [illegible]
[illegible]

ఆహత*ఇది గుణింపబడినసంఖ్యకును- [illegible] [illegible]
[illegible] ॥త్రి॥ [illegible]

రజతంధవళే త్రిషు॥౧౦౬॥
హారేదంతిదంతేనక్షత్రే
హేమరూప్యయోః॥

రజత*ఇది తెల్లదానికి పేరయినపుడు॥త్రి॥హారమునకును - ఏనుగుదంతమునకును - నక్షత్రమునకును - బంగారమునకును-వెండికిని పేరయినపుడు॥న॥

పలితంజరసాకౌశ్యేశైలే
యేకర్దమేతునా॥౧౦౭॥

పలిత*ఇది ముదిమిచేత వెండ్రుకలు తెలుపగుటకును మురయను-గ్రంథ్యమునకును పేరయినపుడు॥న॥ ఆకునకును పేరయినపుడు॥పు॥

హారభేదేవిలాసేచలలితం
చాపలేత్రిషు।

లలిత*ఇది-హారభేదమునకును - విలాసమునకును పేరయినపుడు॥న॥ సొంపైనదానికి పేరయినపుడు॥త్రి॥

గర్జితంబృంహితేమేఘ
ధ్వనౌనాతుమదద్విపే॥

గర్జిత*ఇది - ఏనుగుగర్జించుటకును- మేఘగర్జనమునకును పేరయినపుడు॥న॥మదపుటేనుగునకును పేరైనపుడు॥పు॥

జృంభితంజృంభణేక్లీబంతు
ఫుల్లవివృద్ధయోః।

జృంభిత*ఆవలింతకు పేరగునపుడు ॥ న ॥ వికసించినదానికి- వృద్ధినొందినవానికిని పేరగునపుడు॥త్రి॥

నీరంబుఖాక్రంమధితంక్లీబ
మాలోడితేత్రిషు॥౧౦౮॥

మథిత*నీర్లకలియనిమజ్జిగకు పేరగునపుడు॥ న॥ కలియబెట్టబడినదానికి పేరగునపుడు॥త్రి॥

ప్రసృతోర్ధాంజలౌ జంఘా
ప్రసృతా వేగినేత్రిషు।

ప్రసృత* చేరకు పేరయినపుడు॥పు॥ కాలిపిక్కకు పేరగునపుడు॥స్త్రీ॥ వేగవంతునికి పేరయినపుడు॥త్రి॥

క్లీబే స్యాత్సుకృతంధర్మే
త్రిషుస్యాత్కృతే శుభే॥౧౦౯॥

సుకృత*ఇది-ధర్మమునకు పేరగునపుడు॥ న॥ చక్కచేయబడినవానికిని-శుభమునకును పేరగునపుడు॥త్రి॥

కుంకుమనాస్యగ్గోశీర్షకుంకుమేషుచలోహితం। పు
మాఙ్గారే

లోహిత*ఇది-ఎఱ్ఱనిగంధమునకును - నెత్తురునకును-మిక్కిలి వాసనగల చందనమునకును- కుంకుమపువ్వునకును-పేరయినపుడు॥న॥అంగారకునకు పేరయినపుడు॥పు॥

రోహితంతుఋజుశక్రా
యుధాసృచోః॥౧౧౦॥
నాతుమీనేమృగే

రోహిత*ఇది - వక్రముగాని ఇంద్రధనుస్సునకును - నెత్తురునకును పేరయినపుడు॥ న॥ ఎఱ్ఱచేపకును- కేసరియను మృగమునకును పేరయినపుడు॥పు॥

చైతౌత్రిషుద్రవ్యేగుణేక
రా।

*ఏతౌ- ఈలోహితరోహితశబ్దములు- ద్రవ్యే-ద్రవ్యవాచకములయినపుడు- త్రిషు- మూడు లింగములయందును వర్తించును-గుణే-గుణవాచకములైనపుడు- నరౌ- పుంలింగమందువర్తించును-

పుష్పేవృక్షేంసాగోదానాప్ర
సూతంజనితేత్రిషు॥౧౧౧॥

ప్రసూత*ఇది-పుష్పమునకు పేరయినపుడు॥న॥ సాగఫికి పేరయినపుడు॥పు॥పుట్టింపబడినవానికి పేరయినపుడు॥త్రి॥

వినీతస్సుఖవాహ్యశ్వేవణి
జోరూప్యత్రిషు స్యాయమ్య॥ఆవి
నీతేశిక్షితే చ

వినీత*ఇది - సాధువైనగుఱ్ఱమునకును- వర్తకునకును పేరయినపుడు॥పు॥దుష్టునకును-శిక్షింపబడినవానికిని పేరయినపుడు॥త్రి॥

విస్మృత్తోనిస్పితేంద్రియే॥
వాక్యేవృత్తిభేదాభారకే
[illegible]

విస్మృత*న॥ఇది-యింద్రియనిగ్రహమునకు పేరు-
భారతీ*స్త్రీ॥ఇది వాక్యమునకును-భారతీవృత్తికిని పేరు- భారత*
॥ఇది భారతదేశమునకు పేరుగల గ్రంథమునకును [illegible]
[illegible]

కిరాతీ కుట్టనీమ్లేచ్ఛా భూ-
నింబోల్పతనౌతునా॥

కిరాతీ*ఇది- విటులకిలంజెను తార్చెను కుంటెనకత్తె నుకు-ఎరుకతకును-నేలవేమునకును పేరయినప్పుడు॥సీ॥ పొట్టె వానికి పేరయినప్పుడు కిరాతః అని॥పు॥

స్యాదుదాత్తస్స్వరేపుంసి
వదాన్యమహతోస్త్రిషు।

ఉదాత్త*స్వరభేదమునకు పేరగునప్పుడు॥పు। దాత కును- ఉత్తమునకును పేరగునప్పుడు॥త్రి॥

నిశాంతస్త్రిషు శాంతేస్యా
త్ప్రభాతేపసి సద్మని॥౧౯౩॥

నిశాంత*ఇది-శాంతము యినదానికి పేరయినప్పుడు॥త్రి॥ ప్రాతఃకాలమునకును-గృహమునకును పేరయినప్పుడు॥న॥

విశ్వస్తా విధవాయాంస్యా
ద్విశ్వాసాఢ్యేతు వాచ్యవత్।

విశ్వస్తా*ఇది- విధవస్త్రీకి పేరగునప్పుడు॥సీ॥ నమ్మద గినదానికి పేరగునప్పుడు విశేష్యలింగము-

జయంతీస్యా ద్పర్వణాయా-
న్తర్కారీతిథిభేదయోః॥

జయంతీ*సీ॥ ఇది-ఉంచుటకును-తక్కెలి చెట్టునకును- తిథివిశేషమునకును పేరు-

జయంతశ్శక్రపుత్రేపి

జయంత*పు॥ ఇది ఇంద్రునికొమారునకు పేరు-

వాసితంతుఖగధ్వనౌ। వా
సితాకరణే నార్యోస్త్రిషు వ
సుసురభీకృతే॥౧౯౪॥

వాసిత*ఇది పక్షికూతకు పేరయినప్పుడు॥న॥ఆడఏనుగు నకును-స్త్రీకి పేరయినపుడు॥సీ॥వాసనకలదిగా చేయబడిన దా నికి పేరయినపుడు॥త్రి॥

నిర్ఋతిస్స్యాదలక్ష్మ్యాం స్త్రీ
దిక్పాలేతుపుమానయమ్।

నిర్ఋతి*ఇది-అలక్ష్మికి పేరయినప్పుడు॥ సీ॥ దిక్పాలకునకు పేరయినప్పుడు॥పు॥

వివిక్తౌపూతవిజనౌ

వివిక్త*త్రి ఇది- పరిశుద్ధమైనవానికిని-ఏకాంతస్థల మునకు పేరు-

మూర్ఛితౌమూఢసోచ్ఛ్రి
యౌ॥౧౯౫॥

మూర్ఛిత*త్రి॥ఇది మూర్ఛపోయినవానికిని- వృద్ధిపొం దినవానికిని పేరు-

స్యాద్యజ్ఞశేషాంబుస్వర్భో
రసాయనక్షీరాజ్య సోమాన్న
సుధాసుచామృతమ్। పథ్యా
గడూచ్యామలకీష్వయం
స్త్రియాందేవేషునాస్యా
ద్వవినాశినోస్త్రిషు॥

అమృత*ఇది-యజ్ఞశేషమునకును- ఉదకమునకును- ఆకాశమునకును- రసాయనమునకును-పాలకును - నేతికిని సోమమునకును- అన్నమునకును- అమృతమునకును- పేరయి నప్పుడు॥న॥కరక చెట్టుకును-తిప్పతీగకును-ఉసిరికచెట్టునకును పేరయినపుడు॥సీ॥దేవతలకు పేరయినప్పుడు॥పు॥ రుచికరమైన దానికి - నాశనములేనిదానికిని పేరయినప్పుడు॥త్రి॥

వృషితౌవ్యుషితప్లుష్టా

ఉషిత*పు॥ ఇది ఉన్నవానికి కాల్పబడినవానికిని పేరు

వావృతౌసాదరార్చితౌ।

ఆదృత*పు ఇది- ఆదరించువానికి-ఆదరింపబడినవా నికిని పేరు-

స్తిమితౌనిశ్చలక్లిన్నౌ

స్తిమిత*పు॥ఇది కదలనివానికి- తడుపబడినదానికిని పేరు

[illegible]దితౌజ్ఞాతసంశ్రుతౌ॥

[illegible]దిత*పు॥ఇది-తెలియబడినవానికిని-ప్రతిజ్ఞ జేయబడిన దానికి

వేల్లితాకుంచితధుతౌ

వేల్లిత*పు॥ ఇది- వంచబడినవానికి- కదలింపబడినదానికిని పేరు-

జ్వలితౌదగ్ధభాస్వరౌ।

జ్వలిత*న॥ ఇది- దహింపబడినదానికి- ప్రకాశించు దానికిని పేరు-

విధుతౌ కంపితత్యక్తౌ

విధుత*వు॥ ఇది- కదలింపబడినదానికి - విడువబడిన దానికిని పేరు-

ప్రయతౌ సంస్కృతార్చితౌ ॥౨౦౧॥

ప్రయత*వు॥ ఇది- బాగుపరుపబడినదానికి- పూజింపబడినదానికిని పేరు-

పిండితౌ సాంద్రగణితౌ

పిండిత*వు॥ ఇది- దట్టమయినదానికి- సంఖ్యచేయబడినదానికిని పేరు-

ఫలితౌ పక్వదారితౌ

ఫలిత*వు॥ ఇది- పక్వమయినదానికి- పగుల్చబడినదానికిని పేరు-

స్థాపితౌ నిశ్చలన్యస్తౌ

స్థాపిత*వు॥ ఇది- పక్వమయినదానికి -ఉంచబడినదానికిని పేరు-

భావితౌ లబ్ధవాసితౌ।

భావిత*వు॥ ఇది- పొందబడినదానికి- వాసింపబడినదానికిని పేరు-

ప్రోక్షితౌ సిక్తనిహతౌ

ప్రోక్షిత*వు॥ ఇది- తడిసినదానికి- కొట్టబడినదానికిని పేరు-

ముషితౌ హృతఖండితౌ

ముషిత*వు॥ ఇది- అపహరింపబడినదానికి- ఖండింపబడినదానికిని పేరు-

ప్రభూతౌ ప్రాజ్యసంజాతౌ

ప్రభూత*వు॥ ఇది- అధికమయినదానికి- పుట్టినదానికిని పేరు-

ఉదితౌ గదితోద్గతౌ

ఉదిత*వు॥ ఇది- చెప్పబడినదానికి- ఎత్తబడినదానికిని పేరు-

వృత్తిప్రస్తుతయుద్ధౌ ప్రహతౌ

ప్రహత*వు॥ ఇది- కొట్టించినదానికి- నడిగినదానికిని పేరు-

సంగతౌ దృఢసంహతౌ।

సంగత*వు॥ ఇది- దృఢమయినదానికి- కూడినదానికిని పేరు-

తతౌ విస్తృతవ్యాప్తౌ

తత*వు॥ ఇది- విస్తరింపబడినదానికి- వ్యాపించినదానికిని పేరు

ప్రణతౌ భగ్నశిక్షితౌ

ప్రణత*వు॥ ఇది- వంగినదానికి - శిక్షింపబడినదానికిని పేరు-

భుక్తోద్ధృతే చోచ్ఛలితవృత్తస్ఖలితం

ఉద్ధృత*వు॥ ఇది- అనుభవించి విడిచినదానికి- ఎత్తబడినదానికి పేరు-

స్ఖలితం పుం। మత్తే ప్రతిహతే

స్ఖలిత*న॥ ఇది- మదించినవానికి- కొట్టబడిన దానికి పేరు

[illegible] తే సంహతే క్షితం॥

క్షిత*న॥ ఇది- [illegible] బడినదానికి- కొట్టబడినదానికి పేరు-

ఉచితం స్యాన్మితే యోగ్యే జ్ఞాతే న్యస్తే సమంజసే।

ఉచిత*న॥ ఇది- మితమైనదానికి- యోగ్యమైనదానికి- తెలియబడినదానికి - అర్పింపబడినదానికి - అనుకూలమైనదానికిని [illegible] పేరు

ఉద్గ్రథితం [illegible]

ఉద్గ్రథిత*న॥ ఇది- [illegible] - [illegible] పేరు-

అయస్తాంగలఅపితతః స్తశ్చ తక్లేశిత తేజితాః

అయస్త*పు॥ ఇది-కోపించినవానికి- ఉంచఁబడినవానికిని- అపహరింపబడినవానికిని శ్రమపడుపబడినవానికి-సానపెట్టబడినదానికిని పేరు.

రినిరస్తాః ప్రహితే క్షిప్తే త్యక్తే తత్వరితోక్తి నిరాకృతాః॥౧౦౭॥

నిరస్త*పు॥ఇది-విడువబడినదానికిని-ఎగఁగొట్టబడినవానికిని-తొట్రుపాటుతో బలుకబడినవానికి- ధిక్కరింపబడినవానికిని పేరు.

మూర్ఛితం సోఛ్ఛ్రయే మూఢే దృఢే వ్యాప్తే

మూర్ఛిత*న॥ ఇదివృద్ధిబొందినవానికి- మూర్ఛపోయినవానికి-దృఢమయినదానికి-వ్యాపింపబడినదానికిని పేరు.

వర్జితం ప్రసృతే పూరితే ధన్నే

వర్జిత*న॥ ఇది వ్యాపించినదానికి-నిండింపబడినదానికి-కప్పబడినదానికిని పేరు.

సంస్కృతం తు విభూషితే॥ ౧౦౮॥ కృత్రిమే లక్షణోపేతే ప్రశస్తే నిర్మలీకృతే।

సంస్కృత*న॥ ఇది భూషింపబడినదానికి-చేయబడిన ఘటాములకును వ్యాకరణలక్షణయుక్తమయినశబ్దములకును-ప్రసిద్ధమయినదానికి-నిర్మలముగా జేయబడినదానికిని పేరు.

ప్రతీతః ప్రథితే హృష్టే పరిజ్ఞాతే విభూషితే॥౧౦౯॥

ప్రతీత*పు॥ ఇది ప్రసిద్ధి జెందినవానికి-సంతోషించినవానికి-తెలిసినవానికి.అలంకరింపబడినవానికి పేరు.

వ్యాయతం స్యాద్దృఢే దీర్ఘే వ్యావృతే తిశయేపి చ।

వ్యాయత*న॥ ఇది-దృఢమయినదానికి-దీర్ఘమయినదానికి-ఆవరింపబడినదానికి-అతిశయమునకును పేరు.

వివిక్తం విజనే పూతే పవిత్రితే॥౧౧౦॥

వివిక్త*న॥ ఇది- ఏకాంతస్థలమునకును-తడుపబడినదానికి-పరిశుద్ధమయినదానికిని పేరు.

బీభత్సరోగ రూపాకృతాశ్చ

వికృత*పు॥ ఇది-బీభత్సరసమునకును- రోగికి వికారమయినరూపముగలవానికి పేరు.

మాన్యృతం ప్రియసత్యవచశ్చ

మానృత*న॥ ఇది-ఇష్టమయినదానికిని-సత్యవాక్కునకును పేరు.

కలితో జ్ఞాతబంధయోః॥

కలిత*పు॥ ఇది తెలియబడినవానికి-కట్టుటకును పేరు.

పర్యాప్తః పరిపూర్ణే స్యాత్

పర్యాప్త*పు॥ఇది-నిండుటకును- తృప్తినొందినవానికి-సమర్థునకును-ప్రకాశమునకును పేరు.

తృప్తే శక్తప్రకాశయోః॥ సుహితో తిహితే తృప్తే

సుహిత*పు॥ ఇది-మిక్కిలిహితమయినవానికి-తృప్తిబొందినవానికి పేరు.

త్రిష్వమీ హంసితాంతాః

*ఉషితాంతము -ఉన్నశబ్దములు [illegible] ప్పదియొ . మిది [illegible] ము త్రిషు-మూడులింగములయందు నుపయోగించును.

ఇతి తాంతాః.

——*తాంతవర్గము ముగిసెను.——

క్షవథుః క్షుతకాసౌ స్యాత్

క్షవథు*పు॥ ఇది తుమ్మునకును- దగ్గునకును పేరు.

రువథుః శ్వనికుక్కుటౌ।

రువథు*పు॥ ఇది-శ్వానికి-కోడికి పేరు.

నిశీథో రాత్ర్యర్ధరాత్రౌ

నిశీథ*పు॥ ఇది-రాత్రికిని అర్ధరాత్రికిని పేరు.

పంథా కాకం కేలౌ॥

పంథ*పు॥ఇది-కాకికి-కొకలకును పేరు.

దరిద్రసగ్నౌ నిర్గంథౌ
సిద్ధార్థో బుధసర్వ పౌ

నిర్గంథ*పు॥ ఇది- దరిద్రుననును-దిగమొలవానికిని పేరు-
సిద్ధార్థ*పు ॥ ఇది-పండితుననును - తెల్లని యావాలకును పేరు.

అతిథిస్స్యాత్రాహుణికే
కోపేకుశతనూభవే॥

అతిథి*పు॥ ఇది-అన్నార్థియై యింటికివచ్చిన శ్రోత్రియుననును- కోపముననును-కుశునికుమారుననును పేరు.

వమథుర్వమనే శాసీకరి

వమథు*పు॥ ఇది-కక్కు-వ్యాధికి,-వగ్గుననును - ఏనుగు తొండమున-బుట్టిన తుంపరలకును పేరు.

ణాంకరశీకరే।
ఉన్మాథః పాశయంత్రేపి
కపిత్థేపి చ మన్మథః॥౨౧౫॥

ఉన్మాథ*పు॥ ఇది-మృగమునుబట్టుబోను పేరు- గాలము పేరని కొందరందురు.

మన్మథ*పు॥ ఇది-వెలగచెట్టుననును-ఆపిశబ్దమువలన మన్మథుననును పేరు.

వరూథోరథగుప్తావాక్లీ జెను
కృతవేశ్మనోః।

వరూథ*ఇది - రథమునురక్షించుటకొరకు రథము మీద గప్పెడువ్యాఘ్రచర్మము మొదలైన దానికి పేరగునపుడు॥పు॥ పుణ్యముననును- గృహముననును పేరయినపుడు॥న॥

శయథుస్త్రిషునిద్రాళౌ మృ
తౌవజగరేపి నా॥౨౧౬॥

శయిథు*ఇది - నిద్రపోవువానికి పేరయినపుడు ॥త్రి॥ మరణముననను-కొండచిలువను పేరయినపుడు॥పు॥

పథ్యామలక్యోః కాయస్థా
వాస్పృజాత్యాత్మనోరయమ్।

కాయస్థ* ఇది-కరక చెట్టుననును- వుసిరికచెట్టుననును పేరయినపుడు॥సీ॥ కాయతీజాతికిజీవునకును పేరగునపుడు॥పు॥

కరంజభేదాష్షగ్రంథిర్గ్రంథిః
ధాగ్రంథికంపచా

షడ్గ్రంథ*ఇది ఆరుగండ్లుగలకానుగు-తీగెకానుగు-నిప్పవన్నె గుత్తులుగలకానుగు-అను నీకరంజభేదములు మూటికిని పేరగునపుడు॥ పు ॥ పిప్పలివేళ్లకును-వసకును పేరగునపుడు॥సీ॥

వయస్థోవాచ్యవద్యూసవ
యస్థాశాల్మలిద్రుమే బ్రాహ్మీ
గుడూచీకాకోల సూక్ష్మై లా
మలకీషుచ॥౨౧౭॥

వయస్థ*ఇది- ప్రాయపువానికి పేరగునపుడు విశేష్యలింగము-బూరుగుచెట్టుననును-సాన్నగంటియాకుననును-తిప్పతీగెనును-మాలకాకికి -సన్నయేలకులకును- వుసిరికెచెట్టుననును పేరగునపుడు॥సీ॥

సమర్థోవాచ్యవచ్ఛ
క్తే హితసంబంధయోరపి॥
ఇతి థాంతాః,

సమర్థ*ఇది-సామర్థ్యశక్తిగలవానికి -హితుననును-సంబంధముననును పేరయినపుడు విశేష్యలింగము.

—*థాంతపదవర్గ ముగిసెను.*—

సౌగంధ్యహర్షావామోదౌ

ఆమోద*పు॥ ఇది-మిక్కిలి పరిమళ మగుటకును-సంతోషముననును పేరు.

జలదౌను స్తకాంబుదౌ॥

జలద పు॥ ఇది- తుంగముస్తలకును మేఘముననును పేరు.

దాయాదౌజ్ఞాతితనయౌ
నిషాదశ్వపచస్వరౌ

దాయాద*పు॥ఇది జ్ఞాతికి కుమారుననును పేరు.
నిషాద*పు॥ ఇది చండాలునికిని స్వరవిశేషముననును పేరు.

ముకుందకి షంగరాణిష్టౌ

ముకుంద* పు ॥ ఇది కుందురుష్కు- వను గ్రంథద్రవ్య

పారదేనిధిరత్నయోః॥

మునకును-విష్ణువునకును-రసమునకును-నిధిభేదమునకును రత్నమునకును పేరు.

ఆక్రందోరోదనం త్రాతామిత్రంఘోరరణోధ్వనః

ఆక్రంద*పు॥ ఇదిరోదనమునకును-రక్షకునకును-స్నేహితునికి-భయంకరయుద్ధమునకు-ధ్వనికిని పేరు.

ప్రసాదోనుగ్రహః కావ్యః ప్రాణస్వాస్థ్యంప్రసన్నతా॥

ప్రసాద*పు॥ అనుగ్రహమునకును- కావ్యగుణమునకు-ప్రాణస్వాస్థ్యమునకు-నైర్మల్యమునకును పేరు.

అర్ధేందుస్స్యాదతిప్రౌఢస్త్రీగుహ్యాంగులియోజనే। గళహస్తేనఖాంకేచ

అర్ధేందు*పు॥ ఇది మిక్కిలిప్రౌఢురాలగునస్త్రీయోనియందుమ్రేలుపెట్టుటకు-మెడమీదచేయిపెట్టి గెంటుటకు-నఖక్షతమునకు-చకారమువలనఅర్ధచంద్రునకును పేరు.

ప్రహ్లాదోహర్షదానవౌ॥

ప్రహ్లాద*పు॥ ఇది సంతోషమునకు-దానవునికి పేరు.

సంభేదస్సింధుసంగమే

సంభేద*పు॥ ఇది నదులయొక్క కూటమికి-అపశబ్దమువలనభేదమునకును పేరు.

ప్రాసాదో దేవ భూభుజాంగృహే

ప్రాసాద*పు॥ ఇది దేవాలయమునకు-రాజగృహమునకును పేరు.

కపర్దస్త్వీశస్యజటాజూటేవరాటకే॥ ౨౧౩

కపర్ద*పు॥ ఇదిశివునియొక్క- జటా సమూహమునకు దామరకాయకును పేరు.

నిర్వాదస్స్యాత్పరీవాదపరినిష్ఠితవాదయోః

నిర్వాద*పు॥ ఇదినిందకును-నిశ్చితమైనవాదమునకు మరియువాదులేకయుండుటకును పేరు.

శ్రోత్రామయేతారరవేప్రణాదో

ప్రణాద*పు॥ ఇదిచెవియందుబుట్టినరోగమునకు-ఉచ్చధ్వనికిని పేరు.

ర్బృహస్పతౌ॥ ౨౧౪॥ గవాధ్యక్షేపిగోవిందో

గోవింద*పు॥ ఇది బృహస్పతికిని-పశువులగాచువానికి-అపశబ్దమువలనవిష్ణువునకును పేరు.

దారదోవిషపారదౌ

దారద*పు॥ ఇది విషవిశేషమునకు-పాదరసమునకును పేరు

మర్యాదాధారణాసీమ్ని

మర్యాదా స్త్రీ॥ ఇది మేరదప్పక యుండుటకు- పొలిమేరకును పేరు.

సునందా రోచనా స్త్రియోః॥ ౨౧౫

సునందా*స్త్రీ॥ ఇది గోరోచనమునకు- ఒక స్త్రీకిని పేరు.

ప్రమదస్సమ్మదేప్రంప్రిత్రిషుమత్తేస్త్రియాంస్త్రియాం

ప్రమద*ఇదిసంతోషమునకు పేరగునప్పుడు॥పు॥మత్తునికిపేరగునప్పుడు॥త్రి॥ స్త్రీకిపేరగునప్పుడు॥స్త్రీ

విశదోధవళేవ్యక్తేశుచౌత్రిషుగణేతునా॥ ౨౧౬॥

విశద*ఇదితెల్లదానికి-వ్యక్తమయిన దానికి-పరిశుద్ధమయినదానికిపేరగునప్పుడు॥ త్రి॥ శ్వేతగుణమునకు- పేరగునప్పుడు॥పు

క్షణదో గణకే రాత్రౌక్షణదాక్షణదంజలే।

క్షణద*ఇది గణకునకుపేరగునప్పుడు॥ పు॥ రాత్రికిపేరగునప్పుడు స్త్రీ। ఉదకమునకుపేరగునప్పుడు।న

కుపవంజీవనైర్వృత్త్యాంన్య

కుప*ఇది సామాన్యముగా జీవనోపాయమునకు

ద్ధిజీవినితుత్రిషు॥౨౭॥

వడ్డికిని పేరగునపుడు ॥ స ॥ వడ్డీవల్ల బ్రదుకువానికి పేరగుపుడు॥త్రి

కుముదంకైరవేనాతు దిగ్గజే భుజగేకపౌ

కుముద॥ఇవి-తెల్లకలువకు పేరగునపుడు॥న॥ దిగ్గజభేదమునకును-సర్పవిశేషమునకును-ఒకవానరునకు- పేరగునపుడు॥పు॥

కౌముదో నాకార్తికే చోత్స్నాయాంకౌముదీస్త్రియామ్॥౨౨౮॥

కౌముద*పు॥ ఇది-కార్తికమాసమునకు పేరు.

కౌముదీస్త్రీ॥ ఇదివెన్నెలకు పేరు.

కకుదో స్త్రీరాజచిహ్నప్రాధాన్య వృష భాంగ యోః శారదః పీతముద్గే హ ప్రత్య గ్రేప్రతిభేత్రిషు॥౨౨౯॥శారదీ తోయపిప్పల్యాంసప్తవర్ణస్య చాంగదః । కపౌక్లీబంతుకే యూరేపాత్

కకుద॥పు॥ఇదిరాజచిహ్నమునకును-ప్రధానమయినవానికిని ఎద్దుమూపునకును పేరు.

శారద*ఇదిపచ్చపెసలకు పేరయినప్పుడు॥ పు। నానూతనమయినదానికి-అసమర్థునకు పేరగునప్పుడు॥త్రి॥నీరుపిప్పలికిని ఏడాకులయరటికిని పేరగు పుడుశారదీ॥స్త్రీ॥

అంగద*ఇది ఒకవానరునకు పేరగునపుడు॥పు॥బాహుపురికి పేరగునప్పుడు॥న॥అపిశబ్దమువలన స్త్రీకి పేరగునప్పుడు॥స్త్రీ

స్పదస్థానకృత్యయోః॥

ఆస్పద*న॥ ఇది ఉనికికిని చేయదగినదానికిని పేరు.

గోష్పదం గోఖుర శ్వభ్రే మానగోగమ్యా యోరపి।

గోష్పద*న॥ఇది ఆవులగోరిసెదిగబడినగుంటకును ఆవులయడుగంత ప్రమాణమునకుఆవులుతిరిగెడుప్రదేశమునకును పేరు.

ఇతిదాంతాః.

దాంతపదవర్గముముగిసెను.

కబంధోదానవేమూర్ధక్రియాయుక్తకళేబరే॥౧౩౧॥కబంధముదకేక్లీబం న్యగ్రోధోగరుడేపిచ।

కబంధ*దానవునకునుతలపోయినట్టిన క్రియతో గూడినశరీరమునకును పేరగుపుడు॥పు॥ ఉదకమునకు పేరగునపుడు॥న

న్యగ్రోధ*పు॥ఇది గరుత్మంతునకును అపిశబ్దము వలన బారకుమఱ్ఱిచెట్టునకును పేరు

ఉత్సేధఉన్నతేకాయే పరిధిశ్చోపసూర్యకే॥

ఉత్సేధ*పు॥ ఇది పొడవునకును శరీరమునకును పేరు.

పరిధి*పు॥ ఇదిపరివేషమునకునుచక్రమువలనయజ్ఞార్హమయినమోదుగుచెట్టుమొదలైనవానికొమ్మలకును పేరు

పర్యాహార పదవ్యోశ్చవివధోపివధస్మృతః

వివధ*వీవధ*పు ॥ ఈరెండునువర్తకుడుదేశాంతరమునుండితెచ్చివిక్రయస్థానమునకుంపినవస్తువులకునుమార్గమునకును పేరు.

నీవాకే నియమేపిస్యాత్సమాధిస్తుసమర్థనే॥౨౨౨॥

సమాధి*పు॥ ఇది మాటాడక యుండుటకును ప్రతివాదుల శంకాపరిహారమునకును పేరు.

ఇతిధాంతాః.

ధాంతపదవర్గ ముగిసెను.

సేనాన్యౌస్కందసేనేశా వీశానౌధాతృశంకరౌ।

సేనానీ*పు॥ ఇది కుమారస్వామికి సేనాపతికిని పేరు.

ఈశాన*పు॥ ఇదిబ్రహ్మకును శివునకును పేరు .

దహనౌవహ్నిభల్లాతౌ
యుంజానౌవిప్రసారథీ॥
మదనాస్సిక్థధత్తూరవసంత
దు్రమమన్మథాః।
తపనాగ్రీష్మభల్లాతనరక
కాంతరభాస్కరాః॥ ౨౩౫॥
సంతానాస్సురవిచ్ఛిత్తి
వంశాపత్యసురదు్రమాః।
తమోనుదోగ్నిచంద్రార్కా

శకునీరాజపక్షిణోః॥
అరత్నిః కూర్పరేసప్రకో
ష్ఠార్థ్యాంగులిహసకే।
ఉదాన ముదరావర్తెసర్ప
మారుతభేదయోః॥ ౨౩౬॥
రంజనీరోచనానీల్యో

ర్వృందాయామపి కామినీ।

అద్మినీస్త్రీద్రిదారవాంబుపా
త్రేచపశుభక్షిణై॥ ౨౩౭॥
హ్రాదినీవజ్రతటితో

శింజినీనూపురజ్యయోః।
వాహినీసైన్యసరితో

ర్వర్తనీవృత్తిమార్గయోః

పద్మినీకరణీశ్రీస్త్రీనరోబ్జ
నలినీషుచ।
వాటినీనర్తకీమత్తాదిద్గ్నాన్వ

థమాలినీ॥ ౨౩౦॥ మాలా
కారస్త్రీయాంగౌర్యాంస్య
ర్గదీవృత్తభేదయోః
గంధిన్యకాలదుగ్ధాగోరా
క్రాంతావృషభేణిచ॥
పూతనా రాక్షసీపథ్యా

దహన* పు॥ ఇది-అగ్నికిని-జీడిమ్రానికిని పేరు.

యుంజాన*పు॥ఇది-విప్రునకును-సారథికిని పేరు.

మదన* పు॥ ఇది-మైనమునకును-ఉమ్మెత్తచెట్టునకును, వసంతర్తువునకును -మంగచెట్టునకును-మన్మథునకును పేరు.

తపన*పు ॥ ఇది గ్రీష్మర్తువునకును-జీడిమ్రానికిని- నరక విశేషమునకును-సూర్యునికిని పేరు.

సంతాన * పు॥ ఇది- ఎడతెగకయుండుటకును- వంశమునకును-పుత్రులకును- కల్పవృక్షమునకును పేరు.

తమోనుత్ *పు-॥ ఇది-అగ్నికిని-చంద్రునికిని-సూర్యునికినిపేరు.

శకుని* పు। ఇ-ఒకరాజునకును-పక్షికిని పేరు.

అరత్ని *పు॥ ఇది- మోచేతికిని- చాపబడిన చిటికెన వ్రేలుగల పిడికిలితోగూడిన మూరకును పేరు.

ఉదాన*పు॥ ఇది- ఉదరమునబుట్టినసుడికిని- సర్పవిశేషమునకు-కంఠదేశముననుండువాయువునకును పేరు.

రంజనీ*స్త్రీ ॥ ఇది- గోరోచనమునకును- నీలిచెట్టునకును పేరు.

కామినీ*స్త్రీ॥ఇది-బదనికకును-అపేక్షయమువలనవిలాసినియైన స్త్రీకిని పేరు.

అద్మినీ* స్త్రీ॥ ఇది- కొయ్యతోజేరిన యుదకపాత్రమునకును-యజ్ఞమునందుపశుభక్షణమునకును పేరు-.

హ్రాదినీ స్త్రీ॥ ఇది- వజ్రాయుధమునకును - మెరుపునకును పేరు.

శింజిని * స్త్రీ ॥ ఇది- కాలియందెకును- నారికిని పేరు.

వాహినీ * స్త్రీ ॥ ఇది - సేనయొక్క-భూమికిని - నదికిని పేరు.

వర్తనీ* స్త్రీ॥ ఇది-జీవనోపాయమునకును- కాలిత్రోవకును పేరు.

పద్మినీ * స్త్రీ ॥ ఇది॥ ఆడయేనుగునకును- లక్ష్మీదేవికిని. పద్మినీజాతి స్త్రీకిని - కొలనికిని - తామరతీగెకును పేరు.

వాటినీ* స్త్రీ॥ ఇది నాట్యమాడుస్త్రీకిని-మత్తురాలికిని. ప్రౌఢురాలికినిపేరు.

మాలినీ* స్త్రీ ॥ ఇది - పుష్పములగట్టియమ్మువానిభార్యకును పార్వతికిని-గంగకును-మాలినీవృత్తమునకును పేరు.

సంధినీ* స్త్రీ॥ఇది -ఈనుకపోయినయావునకును-పదనైయాంబోతుచేత పొడబడినయావునకును పేరు.

పూతనా*స్త్రీ॥ఇది-రాక్షసస్త్రీకిని-కరకచెట్టునకును పేరు

| | |
|---|---|
| భావనాధ్యాన యత్నయోః। | భావనా*సీ॥ ఇది - ధ్యానమునకును-యత్నమునకును పేరు. |
| భువనంఖాంబులోకేషు | భువన * న॥ ఇది -ఆకాశమునకును- ఉదకమునకును, లోకమునకును పేరు. |
| భవనంభావవేశ్మనోః॥ | భవన * న ॥ ఇది.అభిప్రాయమునకును. గృహమునకును పేరు. |
| నిధనంనాశకులయో | నిధన * న॥ ఇది.నాశమునకును.కులమునకును పేరు. |
| ర్వసనంవాసవస్త్రయోః। | వసన* న॥ ఇది.ఉనికికిని.వస్త్రమునకును పేరు. |
| బంధోపరత్యోర్దమనం | దమన*న॥ఇది.కట్టుటకును.చాలించుటకును పేరు. |
| సేవనంస్యూతిసేవయోః॥ | సేవన* న॥ ఇది.కోకలుమొదలైనవానింగుట్టుటకును కొలువుగొలుచుటకును పే. |
| ప్రజ్ఞానంలాంఛనధియో | ప్రజ్ఞాన* న॥ ఇది - గురుతునకును-బుద్ధికిని పేరు. |
| ర్దశనందంశవర్మణోః। | దశన* న॥ ఇది- కఱచుటకును-కవచమునకును పేరు. |
| క్రందనంరోచనాహ్వా త్యో | క్రందన* న॥ ఇది- ఏడ్చుటకును -పిలుచుటకును పేరు. |
| రోదనంక్రందనాశ్రుణోః॥ | రోదన* న॥ ఇది-ఏడ్చుటకును-కన్నీటికిని పేరు. |
| ప్రసూనంపుష్పఫలయో | ప్రసూన*న॥ఇది - పుష్పమునకును-ఫలమునకును పేరు. |
| ర్లాంఛనంనామలక్ష్మణోః। | లాంఛన* న॥ఇది - నామధేయమునకును - గురుతునకును పేరు. |
| స్తనసంగర్జితధ్వన్యో | స్తనన* న॥ ఇది మేఘగర్జనమునకును -ధ్వనికిని పేరు |
| ర్గహనంవనదుఃఖయోః॥ | గహన *న॥ ఇది-అడవికిని-దుఃఖమునకును పేరు. |
| బంధనబంధవధయో | బంధన* న॥ఇది-కట్టుటకును-చంపుటకును పేరు. |
| ర్భాజనంయోగ్యపాత్రయోః | భాజన* న॥ ఇది-యోగ్యునకును-పాత్రను పేరు. |
| ఛేదనంకర్తనేభేదే | ఛేదన* న॥ ఇది. ముక్కలుగజేయుటకును పిదుచుటకును పేరు. |
| తోదనంతోత్రతోదయోః॥ | తోదన* న ॥ ఛేదించుటకును . ఛేదమునకును పేరు |
| ప్రధనందారణేయుద్ధే | ప్రధన * న ॥ కోయుటకును - యుద్ధమునకును పేరు. |
| మేహనంమూత్రశేఫసోః। | మేహన * న॥ ఇది-మూత్రమునకును -శిశ్నమునకును పేరు. |
| ఉద్ధానముద్గమేచుల్ల్యా | ఉద్ధాన * న॥ పైకిలేచుటకును-పొయికిని పేరు. |
| మవనంప్రీతిరక్షయోః॥ | అవన* న॥ ఇది - సంతోషమునకును-రక్షించుటకును పేరు. |
| శాసనంనిష్కరగ్రామేని గ్రహేవేదశాస్త్రయోః॥ వాజ్ఞయోర్ప్రహారణేస్యా ల్లేఖేకర్మవాక్యయోః॥ | శాసన * న॥ ఇది - కప్పములేనిగ్రామమునకును-నిగ్రహించుటకును - వేదశాస్త్రములకును-ఆజ్ఞకును -కొట్టుటకును-పత్రికకు-కర్మకు-వాక్యమునకు పేరు. |
| స్యాన్నిదానంవత్సదామ స్యాదికారణఖండయోః॥ | నిదాన * న ॥ ఇది - దూడపలుపునకు, ఆదికారణమునకు * ॥ ఇది. ఖండమునకు పేరు. |

కౌలీనంపశుకులీనత్వేప్రాణి
ద్యూతాపవాదయోః॥

కౌలీన * న॥ ఇది-సత్కులమగుటకును- పశుపక్షిమృగా మలయుద్ధమునకును-లోకాపవాదమునకును పేరు.

స్యాత్కౌపీనమకార్యేచ
గుహ్యేచీరప్రభేదయోః।

కౌపీన * న॥ ఇది- అకార్యమునకును-గుహ్యమునకును- గోచికిని పేరు.

బీజావాపేపివపనం

వపన*న॥ ఇది- విత్తనము విత్తుటకును-అపిశబ్దమువలన గోరుగుటకును పేరు.

హింసాయామపివర్జనమ్॥

వర్జన*న॥ఇది-హింసకును-అపిశబ్దమువలనవిడుచుటకును పే.

వర్ధనంఛేదనేపిస్యా

వర్ధన * న॥ దిఇ-ఛేదించుటకును - అపిశబ్దమువలనవృద్ధినొందుటకును పేరు.

చ్ఛతుఃక్రోశేచయోజనమ్।

యోజన * న॥ఇది- ఆమడదూరమునకును- చకారము వలననొకవస్తువునుమరియొకదానితోగూర్చుటకును పేరు.

రాశిభేదేపిమిథునం

మిథున * న॥ ఇది-రాశిభేదమునకును- అపిశబ్దమువలన స్త్రీపురుషులజంటకును పేరు.

సంగతావపిమైథునమ్॥

మైథున* న ॥ ఇది-సంబంధమునకును- అపిశబ్దమువలన సురతమునకును పేరు.

తేమనంవ్యంజనేక్లేదే

తేమన* న ॥ ఇది-మజ్జిగ-చారు- ఊరుపిండి- మొదల యినదానికిని పేరు.

సవ్యానంధాదనేంశుకే।

సవ్యాన*న॥ ఇది- ఉత్తరీయమునకును- కట్టువస్త్రమున కును పేరు.

సవనంసోమనిష్పేషేజనన
స్నానయోరపి॥౮౧౨॥

సవన* న ॥ ఇది - సోమలతనునూరుటకును- పుట్టుట కును-స్నానమునకును పేరు.

అయనంనిలయేమార్గేదక్షి
ణోదగ్గతౌరవేః।

అయన * న ॥ ఇది - స్థానమునకును - త్రోవకును- సూర్యునియొక్క యుత్తరదక్షిణగమనములకును పేరు.

జఘనంకామినీశ్రోణీపురో
భాగేకటిస్థలే॥౮౧౩-

జఘన*న- ఇది - స్త్రీలయొక్క మొలకుముందటిదిక్కు నున్నప్రదేశమునకును- అనగామడ్డికట్టునకును- పిరుదుల కును పేరు.

ఆసనంకుంజరస్కంధేపీఠే
యాత్రానివర్తనే।

ఆసన * న॥ ఇది- ఏనుగుమూపునకును-పీఠమునకును- యుద్ధసమయమునజాచుటకును పేరు.

దర్శనం దర్పణస్వప్నబుద్ధి
శాస్త్రాక్షివృష్టిషు ౮౧౪॥

దర్శన*న॥ ఇది- అద్దమునకును-స్వప్నమునకును-బుద్ధి కిని- శాస్త్రమునకును-కంటికిని- చూపునకును పేరు.

కేతనంగేహ చిహ్నంగకృ॥
త్యామంత్రణకేతుషు।

కేతన* న॥ఇది- గృహమునకును- గురుతునకును- శరీర మునకు చేయదగినకార్యమునకును- బ్రాహ్మణులనిమంత్రణ ము చేయుటకును- టెక్కెమునకును పేరు

ఉత్థానముద్యమే కాంక్షా
తంత్రపౌరుషవస్తుషు॥

ఉత్థాన*న ॥ ఇది కూర్చున్నవాడులేచుటకును, ఆశ కును, తంత్రమునకును, పురుషప్రమాణమునకును, వస్తువు నకును పేరు.

వ్యుత్థానంస్వతంత్రత్వే
[illegible]

వ్యుత్థాన* న ॥ ఇది. స్వాతంత్ర్యమునకును, [illegible] ప్రతికూలము చేయుటకును పేరు.

ప్రధానం పరమాత్మాదిర్మం
త్రీప్రకృతిరుత్తమః॥ ౨౫౬॥

ప్రధాన * న॥ ఇది-పరమాత్మకును- మొదటికిని-మధ్యమునైయాలోచనకుండగిన మంత్రిసేనాపతిమొదలైనవారికిని-ప్రకృతికిని-ముఖ్యునకును పేరు.

ప్రస్థాపనే నిరసనే కాలక్షే
పే చ యాపనమ్।

యాపన * న॥ ఇది- పంపుటకును-తిరస్కారమునకును-కాలక్షేపమునకును పేరు.

ఉద్యానం స్యాన్నిస్సరణే వ
నభేదే ప్రయోజనే॥ ౨౫౭॥

ఉద్యాన * న॥ ఇది- గృహమువిడిచివెలువెడలుటకును-శృంగారవుతోటకును-ప్రయోజనమునకును పేరు.

సంస్థానమాకృతౌ మృత్యౌ
సన్నివేశే చతుష్పథే।

సంస్థాన * న॥ ఇది-ఆకృతికిని-మరణమునకును - ఊరుచుట్టుబైటికిని - నాలుగు తెరువులు చేరిన ప్రదేశమునకును పేరు.

వ్యసనం త్వశుభే భ్రంశే విప
త్తౌ నిష్ఫలోద్యమే॥ ౨౫౮॥
దైవానిష్టఫలే పాపే దోషే
కామజకోపజే।

వ్యసన * న॥ ఇది,అశుభమునకును,జారుటకును, విపత్తునకును, ఫలహీనమైనప్రయత్నమునకును-దైవయోగముచేసంభవించువిపరీతఫలమునకును-కామక్రోధాదులవల్ల బుట్టిన స్త్రీద్యూతాదిసప్తవ్యసనములకును పేరు.

స్యాద్విధానం వేతనాయా
ముపాయే ప్రేరణే ధనే॥ ప్ర
కారే హస్తికబళే పూజా
యాం వైరకర్మణి।

విధాన * న॥ఇది-కూలికిని-ఉపాయమునకును-ప్రేరణమునకును- ధనమునకును- ప్రకారమునకును - ఏనుగుకబళమునకును-పూజకును-విరోధకర్మమునకును పేరు.

వ్యంజనం తేమనే చిహ్నే శ్మ
శ్రుణ్యవయవేక్షరే॥ ౨౬౦॥

వ్యంజన * న॥ ఇది-మజ్జిగ- చారు-ఊరుబిండిమొదలగునదానికిని-చిహ్నమునకును- గడ్డము- మీసములకును-స్త్రీపురుషులగుహ్యావయవములకును-కకారాదిహకారాంతవర్ణములకును పేరు.

వేష్టనం ముకుటోష్ణీషే

వేష్టన * న॥ తలపాగకు పేరు.

గంధనం తు ప్రకాశనే।
సూచనే చాపి హింసాయామప
రస్యోత్సాహనే చ తత్॥

గంధన * న॥ ఇది-ప్రకాశమునకును- పరులహింసించుకొరకుకొండెము చెప్పుటకును- ఉత్సాహమునకును- చకారమువలన నలుగుపెట్టుటకును పేరు.

సాధనం మృగ గత్యో
ర్మేఢ్రే సిద్ధౌ నివృత్తిదాపన
యోః। మృతసంస్కారే హి
తౌ ధనహింసాయాతనాను
సేనాంగే॥ ౨౬౧॥

సాధన * న॥ ఇది-వెంటబోవుటకును-గమనమునకును శిశ్నమునకును-సిద్ధికిని-మగుడుంటకును - అప్పువుచ్చుకొనిన ద్రవ్యము నిప్పించుటకును- మృతుని సంస్కరించుటకును- పక్షాంతరమున వసవాధిమొదలయినవాని విషమునుబోగొట్టుటకును-కారణమునకును - ధనమునకు - చంపుటకును- అతిశయమైన వేదనకును-సైన్యమునకును పేరు.

లంఘనం తూపవాసే పి
సలిలేపి చ జీవనమ్।

లంఘన * న॥ ఇది- ఉపవాసమునకును-అపిశబ్దమువలన దాటుటకును పేరు.

జీవన * న॥ ఇది-అపిశబ్దమువలన బ్రతుకుటకును పేరు.

జీవనీ * స్త్రీ॥ ఇది- పాలకూరకును పేరు.

జీవంత్యాం జీవనీ చా
థ క్రీడాయామపి దేవనం॥
౨౬౨॥ నాక్షే

దేవన * ఇది- క్రీడకును- అపిశబ్దమువలన విలాసమునకును పేరైనప్పుడు॥ న॥ జూదమునకు పేరయినప్పుడు॥ పు॥

ధవళనం క్లీబేకవచే దళనే పుమాన్‌।

దళన* ఇది-కవచమునకు పేరగునప్పుడు॥న॥ నగల్చుట కు పేరగునప్పుడు॥పు॥

స్యందనం స్రవణే తోయే మేనా తు నేమిద్రుమే రథే॥౨౭౮॥

స్యందన * ఇది- స్రవించుటకును ఉదకమునకును పేర యినప్పుడు॥న॥ నెమ్మిచెట్టునకును- రథమునకు పేరయినప్పుడు॥పు॥

గోస్తనో హారభేదే పిస్యుద్ద్రాక్షాయాం తు గోస్తనీ।

గోస్తన * ఇది-నలుపది సరములగల హారమునకు పేరయినప్పుడు॥పు॥ ద్రాక్షకు పేరయినప్పుడు॥స్త్రీ॥ గోస్తనీ.

వృజినం కిల్బిషే క్లీబే క్లేశే నా కుంతలే త్రిషు। ౨౮౧॥

వృజన * ఇది-పాపమునకు పేరైనప్పుడు ॥న॥ క్లేశమునకు పేరయినప్పుడు॥పు॥ వెంట్రుకలకు పేరయినప్పుడు॥త్రి॥

శయ్యాయాం శయనం వస్త్రీక్లీబే సురత నిద్రయోః।

శయన * ఇది-పాన్పునకు పేరైనప్పుడు॥పు॥ సురతము నకును-నిద్రకును పేరయినప్పుడు॥న॥

శమనం శాంతివధయోః కీలే వైవస్వతే పుమాన్‌॥

శమన * ఇది-శాంతికిని - వధకును పేరయినప్పుడు॥న॥ యమునికి పేరగునప్పుడు॥పు॥

పాకస్థానే కుంభకారస్య పవనం మారుతే పుమాన్‌।

పవన * ఇది కుమ్మరవాని వంటయింటికి పేరయినప్పుడు॥ న॥ వాయువునకు పేరయినప్పుడు॥పు॥

అపానో వాయుభేదే స్యాదపానం గుదముష్కయోః॥

అపాన * ఇది-వాయువిశేషమునకు పేరయినప్పుడు॥పు॥ గుదస్థానమునకును-వృషణమునకును పేరయినప్పుడు ॥న॥

నిశ్వాసే శ్వసనం నా తు మారుతే మదనద్రుమే।

శ్వసన * ఇది-ఊపిరికి పేరయినప్పుడు॥న॥ గాలికిని- మంగచెట్టునకును పేరగునప్పుడు॥పు॥

ఆ స్త్రీ వితానముల్లోచ విస్తార మఖసద్మసు॥౨౮౫॥ తుచ్ఛే మందే త్రిష్వ

వితాన* ఇది-మేల్కట్టునకును-విస్తారమునకును- యజ్ఞ మునకును-గృహమునకును పేరయినప్పుడు॥న॥ తుచ్ఛమై నదానికిని-మందునికిని పేరయినప్పుడు॥త్రి॥

థాస్త్రీ వ్రీహ్యబ్దార్చిష్షు హాయనః।

హాయన*పు॥ ఇది-ధాన్యవిశేషమునకు - సంవత్సర మునకును-కిరణమునకును పేరు.

శకునం మంగళాశంసి నిమిత్తే శకునః ఖగే॥౨౮౬॥

శకున* ఇది-శుభమును దెలియజేయు నిమిత్తమునకు పే రయినప్పుడు-న-పక్షికి పేరగునప్పుడు॥పు॥

సమానః ప్రాణభేదే నా త్రిష్వేకసమసాధుషు।

సమాన* ఇది- ప్రాణభేదమునకు పేరగునప్పుడు॥ పు॥ ఒక్కటైనదానికిని-సదృశమైనదానికిని- సజ్జనునికి పేరయి నప్పుడు॥త్రి॥

మలినీ యతు మలాన్యం స్త్రీ కృష్ణమాన్యతి మోస్త్రీషు॥

మలిన* ఇది-ఋతుమతియైన స్త్రీకి పేరయినప్పుడు॥స్త్రీ॥ న ల్లనిదానికిని-దోషయుక్తమైనవానికిని పేరయినప్పుడు-మలి నః-మలినం-మలినీ-అని॥త్రి॥

స్పర్శే త్వగింద్రియే దానే స్పర్శనం వాయుతే పుమాన్‌।

స్పర్శన * ఇది-తాకుటకును - త్వగింద్రియమునకును- దానమునకును పేరగునప్పుడు॥న॥ గాలికి పేరగునప్పుడు॥పు॥

ధావనం గమనే శుద్ధౌ ధావనీ పృశ్నిపర్ణ్యాం ౨౮౮ ॥

ధావన* ఇది-పరుగెత్తుటకును-శుద్ధికిని పేరయినప్పుడు॥ న॥ చారదుంపకు పేరయినప్పుడు-ధావనీ॥ స్త్రీ॥

[illegible]

నళిన*ప్రి॥ ఇది-[illegible]కి పేరయినప్పుడు-[illegible] స్త్రీలింగ[illegible] [illegible]-[illegible] [illegible]మునకును పేరయినప్పుడు॥[illegible]

కుహనా దంభచర్యా యాం త్రిష్వసూయకే।
ప్రసన్నా మదిరాయాం స్త్రీ ప్రసాదవతి వాచ్యవత్।
స్యాన్మండనమలంకారే ఽలం కర్తరి తు వాచ్యవత్ ॥౨౬౩
నందనం వాసవోద్యానే సుతే నాహర్షకే త్రిషు।

కుహనా * ఇది - డంబాచారమునకు పేరయినపుడు॥ స్త్రీ॥ అసూయావంతునికి పేరయినపుడు॥ త్రి॥

ప్రసన్నా * ఇది - మద్యమునకు పేరగునపుడు॥ స్త్రీ॥ స్వచ్ఛమైనదానికి పేరయినపుడు విశేష్యలింగము.

మండన * ఇది - అలంకారమునకు పేరయినపుడు ॥ న॥ అలంకరింపబడిన దానికి పేరైనపుడు విశేష్యలింగము.

నందన * ఇది ఇంద్రుని యుద్యానమునకు పేరయినపుడు॥ న॥ పుత్రునికి పేరయినపుడు॥ పు॥ ఆనందకరమయిన దానికి పేరయినపుడు॥ త్రి॥

అంజనా వాయుపత్నీ స్యా దిగ్గజే కజ్జలే జనం ॥౨౬౪॥
సజ్జనా కల్పనాయాం స్త్రీ సజ్జనం తూపరక్షణే । త్రిషు సాధౌ॥
చేతనా తు జ్ఞానే స్త్రీ ప్రాణిని త్రిషు॥౨౬౫॥
విమానోఽస్త్రీ దేవయానే సప్తభూమికసద్మని।
సుమనాః పుష్పమాలత్యోః స్త్రియాం దేవే బుధే చ నా॥
అయం పుష్పే బహుత్వే వ.
లోధ్రవృక్షేపి మార్జనః।

అంజనా * ఇది - వాయుదేవుని భార్యకు పేరయినపుడు ॥ పు॥ కాటుకకు పేరగునపుడు॥ న॥

సజ్జన * ఇది - ఏనుగును శృంగారించుటకు పేరగునపుడు॥ స్త్రీ॥ దండుకావలి కొరకు ఉట్టునుంచిన పెంటు... దానికి పేరగునపుడు॥ న॥ సజ్జనునికి పేరగునపుడు॥ త్రి॥

చేతనా * ఇది జ్ఞానమునకు పేరగునపుడు॥ స్త్రీ॥ ప్రాణవంతునకు పేరగునపుడు॥ త్రి॥

విమాన॥ ఇది - దేవయానమునకును - ఏడంతస్తులు గలుగు గృహమునకును పేరు.

సుమనస్ * ఇది - పుష్పమునకును - జాజితీగెకును పేరైనపుడు॥ స్త్రీ॥ దేవతలకును - పండితునకును పేరైనపుడు॥ పు॥

అయం - ఈ సుమనశ్శబ్దము - పుష్పే - పుష్పవాచకమైనపుడు - బహుత్వే వ - బహువచనమునందు వర్తించును.

మార్జన * న ॥ ఇది - లొద్దుగుచెట్టునకు పేరైనపుడు॥ పు॥ అపిశబ్దమువలన చందనము మొదలగు మాదులచేత దేహమునందు మురికిపోగొట్టుటకు పేరైనపుడు॥ న॥

స్యాదుత్తానమ గంభీరే శయితోర్ధ్వముఖేపి చ॥
రసనం స్నేహ... మా ద్రవ ...హె మాన్న రూప్యరా స్నాసు। ధ్వనిలవనిర్యానేష్వథ కాంచ్యాగి స్త్రీ స్యాదుజ్జిహ్వా మోరసనా॥౨౬౬॥
పార్థే ఽర్జునః కేనికా రపి శ్వేత్రామయే స్త్రీర నుతే చ మాతుః। వర్ణే ... బాధ నితే త్రిలింగో గవ్యస్త్రీ నీహో ష్మిత్య నేష్టకం స్యాత్॥

ఉత్తాన * న॥ ఇది - మిట్టయయినదానికిని - వెల్లకిలపండుకొనినవానికిని పేరు.

రసన * న॥ ఇది - చమురునకును - లవణరసమునకును - ద్రవమునకును - విషమునకును - బంగారమునకును - అన్నమునకును - వెండికిని - సన్నరాష్ట్రకును - ధ్వనికిని - దేశమునకును - ఒంటికును పేరయినపుడు॥ న॥ మొలనూలికిని పడకకిని - నాలుకకును పేరయినపుడు॥ స్త్రీ॥

అర్జున * న॥ ఇది కుంతీపుత్రునకును - వెమలికి - కార్తవీర్యునకును - కంటిరోగమునకును - తల్లికి ఒకకుమారుడైనవానికిని - చర్మమునకును - మద్దిచెట్టునకును పేరగునపుడు॥ పు॥ తెల్లని కాంతికి పేరగునపుడు॥ త్రి॥ శ్రేష్ఠమైన గోవునకు పేరైనపుడు - అర్జునీ - అని స్త్రీలింగము. ... [illegible]

[illegible]

వేదనా స్త్రీ దుఃఖభోగే జ్ఞా
నేక్షిబ
మథత్రిషు। తలినం విరళే
చాల్పే
విలీనాలీనవిద్రుతౌ॥
వామనో వాచ్యవత్ఖర్వే
విష్ణుదిగ్గజయోః పుమాన్।
అవలగ్నో విలగ్నే స్త్రీ సం
లగ్నే త్రిష్వ
థ ప్వయోః॥ ౨౮౧॥ అశ
నిర్వ్యద్యుతిపవౌ
రోచనః కూటశాల్మలౌ
రోచనా రక్తకహ్లారేగవాం
పిత్తే వరస్త్రియామ్॥ ౨౮౨॥
విక్లిన్నః క్లిన్నజీర్ణార్ద్రా

పిశునౌ ఖలసూచకౌ।
ఆపన్న ఆపత్ప్రాప్తేపి

సంపన్నః స్యాద్ధితేపిచ

ఇతినాంతాః.

కలాపో భూషణే బర్హే కాం
చ్యాం సంహతతూణయోః।
ఆకల్ప కల్పనే వేషే
వికల్పో భ్రాంతికల్పయోః॥
ఆవాపశ్శత్రు చింతాయాం
ప్రక్షేపావాలయోరపి।
ఆక్షేపో భర్త్సనాకృష్ట్యోః
కావ్యాలంకారచోద్యయోః
స్యాత్ప్రాదపః పాదపీఠే
పాదయానే మహీరుహే।
కశ్యపో ముని మీనౌ చ
ప్రతాపః పౌరుషాతపే।
ప్రతిపద్ జ్ఞానతిథ్యోస్త్రీ
కచ్ఛపీ స్యాద్వీణయోః।

వేదన*ఇది- దుఃఖానుభవమునకు పేరగునపుడు॥ స్త్రీ। జ్ఞానమునకు పేరగునప్పుడు॥న॥

తలిన*త్రి॥ ఇది- విరళమైనవానికిని - అల్పమైనదానికిని పేరు.

విలీన*పు॥ఇది వాగినవానికిని-కరిగినట్టి తాములకును పేరు,

వామన*ఇది- పొట్టివానికి రగునప్పుడు విశేష్య లింగము-విష్ణువునకును-దిగ్గజమునకును పేరగునప్పుడు॥పు॥

విలగ్న*ఇది-నడుమునకు పేరగునప్పుడు॥స్త్రీ॥ కూడిన దానికి పేరగునప్పుడు॥త్రి॥

అశని*పు॥ఇది- మేరువునకును-వజ్రాయుధమునకును- పేరు,

రోచన*ఇది-కొండబూరుగుచెట్టునకు పేరగునప్పుడు॥ పు॥ ఎఱ్ఱకలువకును-గోరోచనమునకును-శ్రేష్ఠమైన స్త్రీకిని పేరగునపుడు॥స్త్రీ।

విక్లిన్న*పు॥ఇది-వెదజల్లబడినదానికిని-జీర్ణమయినదానికిని-తడిసినదానికిని పేరు,

పిశున*పు॥ఇది దుర్జనునికిని-కొండెగానికిని పేరు,

ఆపన్న*పు॥ఇది- ఆపదనొందినవానికిని-అపేక్షబ్దమువలనశత్రువు చేతబట్టుబడినవానికిని పేరు,

సంపన్న*పు॥ ఇది- రాజుచేత దండుగగొనబడినవానికిని-అపేక్షబ్దమువలనసంపదపొందినవానికిని పేరు.

నాంతపదవర్గము ముగిసెను.

కలాప*పు॥ఇది-భూషణమునకును- నెమలిపింఛమునకును-మొలనూలికిని-కూటమికిని-అంబులపొదికిని పేరు.

ఆకల్ప*పు॥ ఇది-కల్పమునకు-అలంకరించుటకును పేరు

వికల్ప*పు॥బుద్ధిభ్రమమునకును బ్రహ్మకల్పమునకును పేరు-

ఆవాప*పు॥ఇది- శత్రువిషయచింతకు- వెదజెట్టుటకును-పాదికిని పేరు,

ఆక్షేప*పు॥ఇది- బెదరించుటకు-నున్నుటకు- కావ్యాలంకారభేదమునకు-ప్రశ్నకును పేరు-

పాదప*పు॥ఇది పాదపీఠమునకు-కాలితోనడుచు వాహనమునకు-వృక్షమునకును పేరు,

కశ్యప*పు॥ఇది-మునికి-మత్స్యమునకును పేరు,

ప్రతాప*పు॥ఇది. పౌరుషమునకు-ఎండకును పేరు -

ప్రతిపత్*స్త్రీ॥ఇది జ్ఞానమునకును- పాడ్యమికిని పేరు-

కచ్ఛపీ*స్త్రీ॥ఇది అమ్మతాబేలుకును-సరస్వతివీణకును పేరు.

విటపో స్త్రీదుని స్త్రారే పల్లవే స్తంబశాఖయోః ॥ ౨౮౭॥ విటతునాస్త్యా

విటప సే॥ ఇది - వృక్షమునియొక్క-చిగురుకొమ్మలు మొదలైనవానిసమూహమునకును-చిగురునకును వ్రేళ్లకుకొమ్మలకునడిమిభాగము లేక యాకులు పట్టుపయియున్నదానికిని-కొమ్మలకును పేరగునప్పుడు॥ప్న। విటునకు పేరగునప్పుడు॥ పు॥

దుడుప స్త్రీవిం దౌనాసద్వ యోఃక్లీవె।

ఉడుప*ఇది- చంద్రునకు పేరగునప్పుడు ॥ పు॥ తెప్పకు పేరగునప్పుడు॥న॥

అ స్త్రీ కశిపురయ్యాం యాం వస్త్రే స్నేతద్ద్వయేపిచ॥

కశిపు*ప్న ఇది-పాన్పునకును-వస్త్రమునకును- అన్నమునకును- ఏకోక్తిగావస్త్రాన్నములు రెంటికిని పేరు-

కుతపార్కే గవివిప్రే పవహ్న్యవతిథౌచభాగినేయేచ। అస్త్రీ దినాష్టమాంశే కుశతిలయోః ఛాగకంబళే ఫాలే॥ ౨౮౮.

కుతప* ఇది- సూర్యునికిని- గోవునకును- బ్రాహ్మణునికిని-అగ్నికిని -అతిథికిని- చెల్లెలుపిల్లవానికిని పేరగునప్పుడు॥ పు॥ దినము యొక్క-యెనిమిదవభాగమునకును- దర్భకును-తిలలకును- మేకబొచ్చుకంబళికిని- నొసటికిని పేరగునప్పుడు॥ప॥

ఇతిపాంతాః

{ త్ర్యక్షరఫాంతా అప్రసిద్ధాః. }

—* పాంతపదవర్గము ముగిసెను. *—

{ *త్ర్యక్షరఫాంతాః- త్ర్యక్షర- మూడక్షరములుగల-ఫాంతాః-ఫకారాంతశబ్దములు అప్రసిద్ధాః ప్రసిద్ధములయినవి కావు. }

హేరంబో మహిషే భాస్యా ప్రలంబో హారహాన వా।

హేరంబ*పు॥ఇది- మహిషమునకును-వినాయకునికి పేరు.

ప్రలంబ*పు॥ ఇది- హారభేదమునకును - ప్రలంబుడను రాక్షసునికిని పేరు-

కాదంబౌ కలహంసేషూ కదంబో నీపసంహతీ॥

కాదంబ*పు। ఇది-కలహంసకును-బాణమునకును పేరు.

కదంబ*పు॥ఇది- కడిమిచెట్టునకును- సమూహమునకును పేరు,

కలంబో నీపసఖిసౌ వారభే దేకలంబ్యపి।

కలంబ*పు॥ ఇది - కడిమిచెట్టునకును - అమ్మునకును పేరు- తీగెబచ్చలికి పేరగునప్పుడు-కలంబీ స్త్రీ.

నితంబః స్త్రీకటీపశ్చాద్భాగే శైలకటకేకటౌ॥ ౨౮౯॥

నితంబ*పు॥ ఇది- స్త్రీలయొక్క పిరుదులవెనుకటిభాగమునకును కొండపక్కకును-పిరుదులకును పేరు-

బడబాశ్వాయాంభదాస్యోర్గోత్రిషిత్స్యేద్ద్విజస్త్రియాం మాడబౌ బ్రాహ్మణౌర్వాగ్నీ బాడబం బడబాగణే॥

బడబా*స్త్రీ- ఇది ఆడుగుఱ్ఱమునకును - [illegible] దాసికిని- స్త్రీభేదమునకును- బ్రాహ్మణస్త్రీకి పేరు-

బాడబ* ఇది- బ్రాహ్మణునికిని- బడబాగ్నికిని పేరగునప్పుడు॥ పు। ఆడుగుఱ్ఱముల సమూహమునకు పేరగునప్పుడు న॥

ఇతిబాంతాః.

* బాంతపదవర్గము ముగిసెను *

ఋషభో ద్రాక్షర్ణరంధ్రేం వృషే మత్రిగ జేస్వరే। హస్త్యాపప్రచ్ఛే

ఋషభ*పు। ఇది-పర్వతభేదమునకును- [illegible] మునకును-ఎద్దునకును- మదపుటేనుగునకును- [illegible] నకును- ఆదవిపంజతోకకును- [illegible] ఋషభమను ఔషధమునకును-వృషభలగ్నమునకును పేరు.

భవృషభః ప్రంగవేవృషే॥

వృషభ*పు। ఇది-ప్రధానప్రేష్ఠునకును- ఎద్దునకును పేరు.

విస్రంభః కేళికలహస్నేహ విశ్వాసయోరపి ।

విస్రంభ ॥ పు॥ ఇది- క్రీడాకలహమునకును - స్నేహమునకును - నమ్మికకును- అతిశబ్దము వలన పరిచయమునకును - హింసించుటకును పేరు-

స్యాద్విష్కంభో నాటకాంగే విస్తార ప్రతిబంధయోః ॥ ౨౯౮ ॥ యోగభేదే

విష్కంభ ॥ పు॥ నాటకాంగమునకును- సామాన్యముగ నుండుటకును- ప్రతిబంధకమునకును- యోగభేదమునకును పేరు-

శరభో స్త్వాపదేచ మృగాంతరే ।

శరభ ॥ పు॥ ఇది - ఆపదయునకును- ఎనిమిది కాళ్లుగల దైన్యసింహమును జంపెడి మృగమునకును పేరు-

ఆత్మభూర్మన్మథే వేధ

ఆత్మభూ ॥ పు॥ ఇది- మన్మథునికిని - బ్రహ్మకును పేరు-

స్యారంభో వధదర్పయోః ॥ ౨౯౯ ॥ ఉద్యమే

ఆరంభ ॥ పు॥ ఇది- వధకును- అహంకారమునకును- ఉద్యోగమునకును పేరు-

చాధకకుభో వీణాంగేర్జునపాదపే ।

కకుభ ॥ పు॥ ఇది- వీణాంగమైనకరివెకును - మద్దిచెట్టునకును పేరు-

సనాభిస్సదృశే జ్ఞాతౌ

సనాభి ॥ పు॥ ఇది- సమానమునకును- జ్ఞాతికిని పేరు-

రాలంభః స్పర్శనే హింసయోః ॥ ౩౦౦ ॥

ఆలంభ ॥ పు॥ ఇది- నలుగుపెట్టుటకును- హింసకును పేరు-

కుసుంభం కుసుమే క్లీబం స్యాన్మహారజనే పితల్ కమండలౌ పుమాన్

కుసుంభ ॥ ఇది సామాన్యముగా పుష్పమునకును - కుసుమపుష్పమునకును పేరగునప్పుడు ॥ న ॥ కమండలమునకు పేరగునపుడు ॥ పు ॥

సురభిస్త్వగవి స్త్రియామ్ ॥ వసంత చైత్రయోః పుం సి త్రిషు సౌమ్యసుగంధినోః ॥

సురభి ॥ ఇది- గోవునకు పేరైనప్పుడు ॥ స్త్రీ ॥ వసంతఋతువునకును- చైత్రమాసమునకును పేరైనప్పుడు ॥ పు ॥ సౌమ్యమయినవానికిని- సుగంధయుక్తమయినవానికిని పేరయినప్పుడు ॥ త్రి ॥

స్త్రియాం పునర్నవా భేకో ర్వర్షాభూర్దర్దురే తునా ॥

వర్షాభూ ॥ ఇది- గలిజేరుచెట్టునకును- ఆడుకప్పకును పేరైనప్పుడు ॥ స్త్రీ ॥ కప్పకు పేరైనపుడు ॥ పు ॥

పుమాన్ భేర్యాం దుందుభి స్త్రీ త్వక్షబిందుత్రికేష్వపి ।

దుందుభి ॥ ఇది- భేరికి పేరైనప్పుడు ॥ పు ॥ పాచికలయందు మూడుచుక్కలు గలదానికిని- ముక్కునకును పేరైనప్పుడు ॥ స్త్రీ ॥

వల్లభో నాయకే నాథేప్యధ్యక్షయోస్త్రిషు ॥

వల్లభ ॥ ఇది- శ్రేష్ఠమైన గుఱ్ఱమునకు పేరైనప్పుడు ॥ పు ॥ ఇష్టునికిని- అధ్యక్షునికిని పేరైనప్పుడు ॥ త్రి ॥

ఇతి భాంతాః ॥

॥— భాంతపదవర్గము ముగిసెను.— ॥

నిగమో నిశ్చయే పుర్యాం పథి వేదే వణిక్పథే ।

నిగమ ॥ పు ॥ ఇది- నిశ్చయమునకును- పట్టణమునకును- మార్గమునకును- వేదమునకును- అంగడివీధికిని పేరు-

నైగమ స్స్యాప నిషది వంకే వణిజి నాగరే ॥ ౩౦౦ ॥

నైగమ ॥ పు ॥ ఇది- ఉపనిషత్తునకును- ఏనుగు పంతమునకును- వర్తకునికిని- పట్టణమునందు పుట్టినవానికిని పేరు-

విక్రమ శ్శక్తిపణే తార్క్ష్యే

విక్రమ ॥ పు ॥ ఇది - అతిక్రమించుటకును- కార్యమునకును పేరు.

ప్రక్రమోపక్రమే ।

ప్రక్రమ ॥ పు ॥ ఇది- ప్రస్తావమునకును - నడచుటకును పేరు,

| | |
|---|---|
| సంక్రమోవారియంత్రేపి | సంక్రమ * పు॥ ఇది-జలయంత్రమునకును- అపిశబ్దమువలనసూర్యుడుమేషాదిరాసులంగూడుటకును పేరు- |
| ధీసామర్థ్యేపినిష్క్రమః॥ | నిష్క్రమ * పు ॥ఇది- బుద్ధిసామర్థ్యమునకును-అపిశబ్దమువలనలోపలనుండిబైటవచ్చుటకును పేరు- |
| విభ్రమస్సంశయేభ్రాంతౌ స్యాద్భావాంతర శోకయోః | విభ్రమ *పు॥ఇది-సంశయమునకును-భ్రాంతికిని-స్త్రీల శృంగారభావమువల్లబుట్టినక్రియకును-శోకమునకును పేరు |
| సంభ్రమోత్యాదరే భీతా వావేగే | సంభ్రమ *పు॥ ఇది- మిక్కిలియాదరణకును-భయమునకును- తొట్రుపాటునకును పేరు- |
| నియమస్త్వ్రహ॥౩౦౨॥ ప్రతిజ్ఞాజ్ఞా యంత్రణాసు యోగాంగేనిశ్చయేవ్రతే। | నియమ *పు॥ఇది- ప్రతిజ్ఞకును- ఆజ్ఞకును-కట్టుటకును- యోగసాధనమునకును- నిశ్చయమునకును- వ్రతమునకును పేరు. |
| కలమశ్శాలి లేఖిన్యోశ్చోరేలాక్షారసేంకురే॥ ౩౦౩ ॥ | కలమ *పు॥ ఇది- పైరునకును-పత్రికకును-దొంగకును- లాక్షారసమునకును- మొలకకును పేరు- |
| ఆగమస్త్వాగతౌ శాస్త్రే | ఆగమ *పు॥ఇది-వచ్చుటకును- శాస్త్రమునకును పేరు. |
| విద్రుమోద్రుప్రవాళయోః | విద్రుమ *పు॥ఇది- వృక్షమునకును- పగడమునకు ను పేరు. |
| త్రిధామాకేశవేవహ్నౌ | త్రిధామన్ *పు॥ ఇది- విష్ణువునకును- అగ్నికిని పేరు- |
| హరిమా మృత్యు యోగయోః। ౩౦౪। | హరిమన్ * పు॥ ఇది- మృత్యువునకును- యోగమునకును పేరు- |
| గరుత్మాన్విహగేతార్క్ష్యే | గరుత్మత్ *పు॥ఇది- పక్షిసామాన్యమునకును-గరుత్మం(తునికిని పేరు- |
| ద్విజన్మా బ్రాహ్మణేఖగే। | ద్విజన్మన్ *పు ॥ ఇది- బ్రాహ్మణునికిని- పక్షికిని పేరు- |
| వ్యాయామః పౌరుషవ్యామస్సంచారోదుర్గసంహతిః | వ్యాయామ *పు॥ ఇది- పురుషునిబారకును- సంచారమునకును- దుర్గసమూహమునకును పేరు- |
| గోలోమీ [illegible] స్త్రీనార నార్యాం [illegible] శ్వేతదూర్వయోః॥ | గోలోమి *స॥ ఇది- వేశ్యకును-వసకును-తెల్లగరికకుని పేరు- |
| కుసుమం పుష్ప ఫలయోస్త్రీ రజో నేత్రరోగయోః | కుసుమ * న॥ ఇది- పుష్పమునకును- ఫలమునకును- స్త్రీల యొక్క ఋతువునకును - కంటివ్యాధికిని పేరు- |
| తలిమంకుట్టిమేతల్పే చంద్రహాసే | తలిమ *న॥ఇది-మేడలయొక్క యడుగుభూమికిని- పాన్పునకును - పెద్దకత్తికిని పేరు- |
| గౌతమః। మునిభేదే శాక్యసింహే గోదావర్యాంతు గౌతమీ॥ ౩౦౫ ॥ | గౌతమ *పు॥ఇది-గౌతమమునికిని-బుద్ధదేవునికిని పేరు- గోదావరికి పేరయినపుడు- గౌతమి॥స॥ |
| పరమంస్యాదనుజ్ఞానేప్యయంనాపరమాత్మని। త్రిషూత్కృష్టే | పరమ *ఇది- అంగీకారమునకు పేరైనపుడు॥ న॥ పరమాత్మకు పేరగునపుడు॥పు। శ్రేష్ఠునికి పేరుగునపుడు త్రి॥ |
| పంచమస్తుస్వరేనా పూరణే త్రిషు ॥ ౩౦౬ ॥ | పంచమ *ఇది- స్వరవిశేషమునకు పేరగునపుడు। పు॥ పంచసంఖ్యాపూరకమైనదానికి పేరయినపుడు। త్రి॥ |

మునిస్థానేమతేబ్రహ్మచర్యాదావాశ్రమోస్త్రియాం ॥

ఆశ్రమ*పు॥ఇది- మునులున్న స్థానమునకును-విద్యార్థులు మొదలైనవారికి స్థానమైనమఠమునకును- బ్రహ్మచర్యాద్యాశ్రమములకును పేరు-

సుషమోత్కృష్టశోభాయాం త్రిషుచారా సమేప్యథ ॥

సుషమ*ఇది- శ్రేష్ఠమైనకాంతికిపేరయినపుడు॥ స్త్రీ॥ సుందరమైనదానికిని-సమమైనదానికిని పేరైనపుడు॥ త్రి॥

అశ్వభూషా పుంద్రప్రుచ్ఛ శ్రేష్ఠశృంగారకేతునా । లింగే ప్రభావే పురుషే లలామో స్త్రీలలామచ ॥ ౩౧౦ ॥

లలామ*లలామక*న్న॥ఇది- గుఱ్ఱమునకును-ఆభరణమునకును- తిలకమునకును-తోకకును- శ్రేష్ఠమైనదానికిని- శృంగారమునకును-టెక్కెమునకును-గురుతునకును- ప్రభావమునకును- పురుషునికిని పేరు.

సర్వేనామధ్యమోదేహమధ్యేమధ్యేనపుంసకమ్ । మధ్యస్థేవాచ్యవత్ స్త్రీతుహస్తమధ్యాంగుళావపి. ఛందోభేదేదృష్టరజః కన్యాయామప్య థత్రిషు । సత్తమా శ్రేష్ఠపూజ్యాద్యా

మధ్యమ*ఇది- స్వరవిశేషమునకును-దేహమధ్యమునకును పేరైనపుడు ॥పు॥మధ్యమునకు పేరైనపుడు ॥న॥మధ్యస్థునకు పేరైనపుడు విశేష్యలింగము- చేతినడిమివ్రేలికిని -ఛందోభేదమునకును- క్రొత్తగాసమర్తాడినపడుచునకును పేరయినపుడు ॥ స్త్రీ॥

సత్తమ*త్రి॥ ఇది- శ్రేష్ఠునికిని-పూజ్యునికిని పేరు.

ప్రథమా ప్రవరాదిమా ॥

ప్రథమ*పు॥ ఇది- శ్రేష్ఠునికిని- మొదటివానికిని పేరు.

అధమాగర్హితన్యూనా

అధమ*పు॥ ఇది- నిందింపబడినవానికిని- తక్కువైనవానికిని పేరు-

వుత్తమా ప్రవరాంతిమా ।

ఉత్తమ*పు॥ఇది-శ్రేష్ఠునికిని-తుదనున్నదానికిని పేరు-

ఇతిమాంతాః .

* మాంతపదవర్గముసమాప్తము-

ప్రణయస్స్యాత్పరిచయే విస్రంభేప్రే మయాచ్ఞయోః

ప్రణయ*పు॥ఇది-పరిచయమునకును [illegible] మునకును- ప్రేమమునకును - యాచనకును పేరు.

వినయో నతిశిష్టాదిధర్మాచారప్రశాంతిషు ।

వినయ*పు ॥ ఇది -నమస్కారమునకును [illegible] లైనవానికిని -ధర్మమునకును-ఆచారమునకును [illegible] శాంతికని పేరు-

అనయస్త్వశుభేదైవే విపత్తౌ వ్యసనేప్యథ ॥ ౩౧౧ ॥

అనయ* పు॥ఇది- పూర్వజన్మకృతమయిన యశుభకర్మకును-ఆపదకును- జూదము మొదలయిన సప్తవ్యసనములకును పేరు-

పశ్చాదవస్థాయిబలే సమవాయే చసన్నయః ।

సన్నయ*పు॥ఇది- సేనవెనుకనుండుదుముదారిఘోజునకును-సమూహమునకును- చకారమువలనసంబంధమునకును పేరు-

విషయో గోచరేదేశే జ్ఞాతోయోయస్యతత్రచ ॥

విషయ*పు॥ ఇది- శబ్దస్పర్శరూపరసగంధములకును - దేశమునకును- ఎవరిచేత నేదినిత్యము ను పరిచయము చేయుంబడునో దానికిని పేరు-

ప్రళయోమరణేపాపే మూర్ఛాకల్పావసానయోః ।

ప్రళయ*పు॥ ఇది- మరణమునకును -పాపమునకును- మూర్ఛకును - కల్పాంతమునకును పేరు.

ప్రత్యయోఽధీన విశ్వాసధీ
రంధ్రాచార హేతుషు ॥
ఖ్యాతౌ సనాదౌ శపథే

ప్రత్యయః ❋ పు॥ ఇది-ఆధీనమునకును-విశ్వాసమునకును-బుద్ధికిని - రంధ్రమునకును- ఆచారమునకును హేతువునకును- ప్రసిద్ధికిని-సనాదిప్రత్యయములకును-శపథమునకును పేరు.

చిత్రగర్వాసు విస్మయః ।

విస్మయః ❋ పు॥ ఇది- ఆశ్చర్యమునకును-గర్వమునకును పేరు.

వ్యవాయో౽ంతర్ధిరతయో

వ్యవాయః ❋ పు॥ ఇది- [illegible]కును- రతిక్రీడకును పేరు-

రుపాయ స్త్వభ్యుపాగ
తౌ ॥ ౨౧౪ ॥ సామాదా

ఉపాయః ❋ పు॥ ఇది వచ్చుటకును- సామాద్యుపాయములకును పేరు-

వథసంస్త్యాయ స్సన్నివేశే
గృహేఽగతే ।

సంస్త్యాయః ❋ పు॥ ఇది - పట్టణము చుట్టు బయలునకును-గృహమునకును - [illegible] పేరు-

ఉదయః పూర్వశైలేస్యా
దున్నత్యభ్యున్నతావపి ॥

ఉదయః ❋ పు॥ ఇది- ఉదయపర్వతమునకును- ఉన్నతమునకును ఊర్ధ్వగతికిని పేరు-

అత్యయో మరణే దోషే కృ
చ్ఛ్రే౽తిక్రమదండయోః ॥

అత్యయః ❋ పు॥ ఇది -మరణమునకును - దోషమునకును- [illegible]కును-అతిక్రమించుటకును- దండమునకును పేరు.

నికాయో నిలయే లక్ష్యే స
ముదాయే సధర్మిణామ్ ॥
౨౧౫ ॥ అనంతరాత్మా మేక
త్రక[illegible]సరమాత్మని ।

నికాయః ❋ పు॥ ఇది - ఇంటికిని- గురికిని- ఒకసమతగలవారి గుంపునకును-ఒకచోట [illegible]వానిని నొకచోట జేర్చుటకును- పరమాత్మకును పేరు-

ఆశయా స్థానతాత్పర్యే

ఆశయః ❋ పు॥ ఇది-స్థానమునకును-తాత్పర్యమునకును పేరు.

కులాయ స్స్యాన్నపీఠయోః ॥

కులాయః ❋ పు॥ ఇది- ఉనికిపట్టుకును- గూటికిని పేరు-

పర్యాయః క్రమనిర్యాణప్ర
కారావసరేష్వపి । ఏకార్థ
వాచిశబ్దేన

పర్యాయః ❋ పు॥ఇది- వరుసకును- మోక్షమునకును - రీతికిని-అవసరమునకును-సమానార్థకశబ్దమునకును పేరు-

పౌలస్త్యశ్శ్రీదరావణౌ ॥

పౌలస్త్యః ❋ పు॥ ఇది- [illegible]కిని- రావణునికిని పేరు-

[illegible]

[illegible] ❋ పు॥ [illegible]-ఇంద్రునికిని-గర్జించు మేఘమునకును [illegible]

శాండిల్యో మునిమ [illegible]

శాండిల్యః ❋ పు॥ ఇది- శాండిల్యమునికిని-బిల్వచెట్టునకును పేరు

[illegible]పర్యాస్స్యాల దేవరౌ ॥

[illegible] ❋ పు॥ ఇది- [illegible]బుద్ధి [illegible]కిని - మగని [illegible]బుట్టినవానికిని పేరు-

అదిత్యోఽపి [illegible]

ఆదిత్యః ❋ పు॥ ఇది- సూర్యునికిని- దేవతలకును పేరు.

రోహిత్యశ్శ్రీహసాగరౌ ।

రోహిత్యః ❋ పు॥ ఇది- [illegible]మునకును-సముద్రమునకును పేరు-

స్యాద స్మ్నాయ స్సంప్రదా
యే కులేష్వయా [illegible] ॥

ఆమ్నాయః ❋ పు॥ఇది- సంప్రదాయమునకును-[illegible]లమునకును-[illegible]

[illegible]యమా [illegible]
షే [illegible]

[illegible]యః ❋ పు॥ ఇది- [illegible]కును-గొఱ్ఱెపను-[illegible] పేరు.

చరయౌ వారిదే వాతే
భ్రాతృవ్యో భ్రాతృజే రిపౌ ॥

చరయ * పు॥ ఇది-మేఘమునకును-వాయువునకును పేరు.

భ్రాతృవ్య * పు॥ ఇది-తోడబుట్టినవాని కొడుకునకును-శత్రువునకును పేరు.

సమయః కాలసిద్ధాంత ప్రతిజ్ఞా శపథేషు చ । సంకేతాచారయోశ్చా

సమయ * పు॥ ఇది-కాలమునకును-సిద్ధాంతమునకును-ప్రతిజ్ఞకును- ఆనపెట్టుటకును- సంకేతమునకును- ఆచారమునకును పేరు.

థ స్వాధ్యాయో జప వేదయోః ॥ ౩౨౫ ॥

స్వాధ్యాయ * పు॥ ఇది- జపమునకును- వేదమునకును పేరు.

విశల్యాఫలినీదంతీత్రిపుటా నీలాంగలీషు చ ।

విశల్యా * స్త్రీ॥ ఇది-వెన్న- వెదురుకూరకును – దంతిచెట్టునకును-త్రిప్పతీగెకును-నీరుపిప్పలికిని-చకారమువలన పాపరచెట్టునకును పేరు

అభిఖ్యా త్విడ్యశో నామ స్వీం
ద్రియంత్వక్షిరేతసోః ॥

అభిఖ్యా * స్త్రీ ॥ ఇది-కాంతికిని- కీర్తికిని- నామధేయమునకును పేరు.

ఇంద్రియ * న॥ ఇది-నేత్రమునకును-రేతస్సునకును పేరు.

సామర్థ్యం యోగ్యతాశక్త్యో
ర్హృదయం చిత్తవక్షసోః ।
చారుత్వమపి సౌరభ్యం
నేపథ్యం రంగభూరపి ॥

సామర్థ్య * న॥ ఇది-యోగ్యతకును-శక్తికిని పేరు.

హృదయ * న॥ ఇది-చిత్తమునకును- రొమ్మునకును పేరు.

సౌరభ్య * న॥ ఇది-ఒప్పిదమునకును-అపిశబ్దమువలన పరిమళమునకును పేరు

నేపథ్య * న॥ ఇది-నాట్యస్థానమునకును – అపిశబ్దమువలన నలంకరించుటకును పేరు.

పుత్ర్యాం పుత్రేపి చాపత్య
మౌచిత్యం సత్య యోగ్య
యోః ।

అపత్య * న॥ ఇది- కొమార్తెకును-కొమారునికిని పేరు.

ఔచిత్య * న॥ ఇది- సత్యమునకును-యోగ్యమునకును పేరు.

స్యాద్బ్రాహ్మణ్యం బ్రాహ్మణానాం భావసంహతికర్మసు

బ్రాహ్మణ్య * న॥ ఇది- బ్రాహ్మణులయొక్క భావమునకును-వారిసమూహమునకును-వారికర్మకును పేరు.

స్యాద్ధిరణ్యం హేమ్ని కుప్యే విత్తమానవిశేషయోః ।
వరాటరేతసోశ్చా
థ మలయః పర్వతాంతరే ॥
౩౨౬ ॥ పర్వతాంశే స్యాన్నో
ద్యానే మలయం మలయాంత్రి
వృత్ ।

హిరణ్య * న॥ ఇది -బంగారమునకును-వెండి బంగారములకంటె నితరమైనలోహజాతికిని- ధనమునకును-కొలతభేదమునకును – గవ్వకును – రేతస్సునకును పేరు-

మలయ * ఇది- పర్వతవిశేషమునకును- పర్వతమునందొకభాగమునకును పేరైనప్పుడు॥ పు॥ ఉద్యానమునకు పేరైనప్పుడు॥ న॥ తెల్లతెగడకు పేరైనప్పుడు॥ స్త్రీ॥

సైంధవే తాలపర్ణ్యాంచ శైలేయం భ్రమరేప్రమాణ ॥

శైలేయ * ఇది-లవణభేదమునకును-మురయను గ్రంథద్రవ్యమునకును పేరగునప్పుడు ॥ న ॥ తుమ్మెదకు పేరయినప్పుడు॥ పు॥

విజయా పార్వతీతిథ్యోర్వి
జయో జయపార్థయోః ।

విజయ * ఇది- పార్వతికిని- తిథిభేదమునకును పేరయినప్పుడు॥ స్త్రీ॥ జయమునకును-అర్జునునకును పేరయినప్పుడు॥ పు॥

అభయం నలదే స్త్రీతుప
థ్యాయామనిర్భయే త్రిషు ॥
కశేరు హేమ్నో ర్గాంగే
యం గాంగేయో గుహాభీష్మ
యోః ।
అస్త్రీ కషాయో నిర్యాసే
సౌరభే రసనాగయోః ॥
క్వాథే విలేపనే చాపి ద్రవ్యే
స్యాద్దేవవాచ్యవత్ ।
ద్వితీయా సహధర్మిణ్యాం
ద్వితీయం పూరణే త్రిషు ॥
త్రిష్వాహార్యస్థిరే నాద్రౌ
నాదేయీ జలవేతసే । త
ర్క్కార్యాం భూమిజంబ్వాం
చ జపాయాం నాగరంగకే ॥
౩౩౮ ॥ నాదేయం సింధులవ
ణే త్రిషు త్వేష నదీభవే ।
అతిథ్య మాతిథే యార్థేన
ద్వయోరతిథౌ పుమాన్ ॥
ఇంద్రియే విషయి క్లీబం త్రి
లింగో విషయాన్వితే । పు
మాన్ రాజ్ఞి స్మరేచా
థపానీయం క్లీబమంబుని ॥
౩౩౯ ॥ పేయే త్రిషు
విహాయస్తు వ్యోమ్ని స్త్రీ వి
హంగే పుమాన్ ।
వేశ్యా దాస్యో ర్భుజిష్యా
స్త్రీ ప్రేష్యస్వ చ్ఛందయో
స్త్రీషు ॥ ౩౪౦ ॥
తపస్యా వ్రతచర్యాయా
స్తపస్యః ఫాల్గునే పుమాన్ ।
క్షేత్రియం గరళే పారదారి
కే క్షేత్రజేతృణే ॥ ౩౪౧ ॥ చి
కిత్స్యాసాధ్య దేహే చ స్యాద
సాధ్యగదే పుచ ।
ప్రసవ్యం సవ్యే తు యత్తే ప్ర
తికూలానుకూలయోః ॥

అభయ * ఇది-వట్టివేళ్లకు పేరయినప్పుడు ॥ న ॥ కరకచెట్టు నకు పేరైనప్పుడు ॥ స్త్రీ ॥ భయములేనిదానికి పేరగునప్పుడు ॥ త్రి ॥

